# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 25, మార్చి, 2023 16 పేజీలు


## రైతాంగం ఆర్థికాభివృద్ధి ప్రభుత్వం కృషి



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు 16లో..

## రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 51

సహర్

ఉ॥ 05 : 26



## పరిశుభ్రమైన ఆహారం పెట్టాలని
# రోడ్డెక్కిన విద్యార్థులు

భోజనాన్ని గేదెలకు పెట్టి నిరసన తెలిపిన విద్యార్థులు

కలెక్టర్ ఉన్నతాధికారులు స్పందించాలని డిమాండ్

2 లో..



ధర్మసాగర్ ప్రభాతవార్త : మండల కేంద్రంలోని కరణాపురంలో గల మహాత్మ జ్యోతిరావు పూలే సంక్షేమ బాలుర బాలికల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు హాస్టల్ ఆవరణలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. తమకు పెట్టే ఆహారం పరిశుభ్రంగా లేదని ముక్కవాసనతో పాటు రుచి పచి ఉండడం లేదని తినే భోజనాన్ని గేదెలకు పెట్టి ఆందోళన చేశారు. ప్రభుత్వం సూచించిన మెనూలో ఏ ఒక్క నియమాన్ని పాటించకుండా గుడ్లు చికెన్ అసలే పెట్టడం లేదని హాస్టల్ నిర్వాహకులతో వాగ్వావాదనికి దిగారు.

# పాతరోడ్డు పైనే కొత్తరోడ్డు?



2 లో..

- పసరా నుండి తాడ్వాయి మధ్యలో కొత్తపనులు
- నాణ్యత లేకుండా నిర్మిస్తున్న రోడ్డు
- పాత రోడ్డుపై కొత్త రోడ్డు పనులు నిర్మాణం
- ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్న కాంట్రాక్టర్

తాడ్వాయి, ప్రభాతవార్త : ఏజెన్సీ ప్రాంతమైన పసరా నుండి తాడ్వాయి మధ్యలో కొత్తగా రోడ్డు పనులు చేస్తున్నారు. పాత రోడ్డుపైనే కొత్తగా రోడ్డును నిర్మిస్తూ పనులు చేయడం ఆశ్చర్యంగా ఉందంటున్నారు. కోట్ల రూపాయలతో చేపట్టే ఈ బిటీ రోడ్డు పనులు కొళ్ళగొట్టేందుకేనని ఆరోపణలు వస్తున్నాయి. వర్షాకాలంలో పసరా నుండి తాడ్వాయి వరకు మధ్యలో జలగలంచ రోడ్డు నాశనమైంది. గుంతలు పడి ఇసుక లారీలు దిగబడ్డాయి.



2 లో..

## సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ అమలుకు
# జీవో జారీ

### ఎట్టకేలకు కొత్త పే స్కేల్

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ : ముఖ్యమంత్రి కేసీఆర్ 2022, మార్చి 15న అసెంబ్లీలో సెర్ప్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎట్టకేలకు ఇచ్చిన హామీ నిలుపుకున్నారు. సెర్ప్ ఉద్యోగులకు కొత్త పే స్కేల్ అమలుకు జీవో నెంబర్ 11ను మార్చి 18న ప్రభుత్వం జారీ చేసింది. సెర్ప్ ఉద్యోగులకు సవరించిన వేతనాలతో కూడిన కొత్త పే స్కేల్ వర్తింపజేస్తూ రాష్ట్ర పంచాయతీరాజ్ ఉన్నత శాఖ అధికారులు జీవో జారీ చేయడం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ జీవోతో రాష్ట్ర వ్యాప్తంగా 3972 మంది ఉద్యోగులకు ప్రయోజనం కలుగుతుంది. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుండి కొత్త పే స్కేల్ వర్తించనున్నట్లు జీవోలో పేర్కొన్నారు.

## క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి



జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య 16లో..

## పూర్తయిన పట్టాలు పంపిణీ చేస్తాం



16లో..

మహబూబాబాద్, ప్రభాతవార్త ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీవో 58,59కింద పూర్తైన పట్టాలను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు.

## ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత
# తహశీల్దార్‌ది కాదట?

నెల్లికుదురు, మార్చి 24, ప్రభాతవార్త మండల కేంద్రంలోని 317సర్వే నెంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమిని ఖబ్జాదారులు ఖబ్జాచేస్తున్నారని, దానికి గతంలో ఓ తహశీల్దార్ ఈ ప్రభుత్వ భూమికి పట్టా ఇచ్చాడని, ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని కలెక్టర్‌కు మండల జర్నలిస్టులు గ్రీవెన్‌సెల్‌లో మార్చి 6న ఫిర్యాదు చేసిన నేపధ్యంలో కలెక్టర్ మండల తహశీల్దార్ యోగీశ్వర్‌రావుకు విచారణ చేసి, నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. ఇంతవరకు ఇలా ఉంటే గురువారం సంబంధిత 317సర్వే నెంబర్‌లో ఆక్రమణదారులు పనులు నిర్వహిస్తున్నారని, నిలిపివేయాలని మండల జర్నలిస్టులు తహశీల్దార్ కార్యాలయానికి వెళ్ళగా అందుబాటులో లేకపోవడంతో పోన్లో సంప్రదించగా నాకు ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత లేదని, గతంలో ఎవరో తహశీల్దార్ ప్రభుత్వ భూమిని పట్టాగా మార్చగా, అది పట్టాగానే ఉంటుందనే కోణంలో సమాధానం ఇచ్చారు.



2 లో..

## జీవో జారీ

(మొదటి పేజీ తరువాయి..)

రెండు దశాబ్దాలుగా ఉన్నతమైన, విలువైన సేవలు అందిస్తున్నారు. చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెంచకపోవడంతో నానా అవస్థలు పడ్డారు. కుటుంబాల పోషణ భారంగా పరిణమించింది. చెల్లించే వేతనాలు ఏ మూలకు వేతనాలు పెంచాలని ఆందోళనలు సైతం చేపట్టారు. నిరంతరం గ్రామీణ ప్రాంతాల్లో సేవలను అందిస్తున్నారు. మంచి జరగకపోతుందా అనే ఆశ, ఆత్మవిశ్వాసంతో రెండు దశాబ్దాలుగా విధులను నిర్వహిస్తున్నారు. వేతనాలు పెంచాలన, పే స్కేల్ ఇవ్వాలని ఆందోళనలు కూడా చేపట్టారు. ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ 2022, మార్చి 15న అసెంబ్లీలో సెర్ప్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎట్టకేలకు ఇచ్చిన హామీ నిలుపుకున్నారు. సెర్ప్ ఉద్యోగులకు కొత్త పే స్కేల్ అమలుకు జీవో నెంబర్ 11ను మార్చి 18న ప్రభుత్వం జారీ చేసింది. సెర్ప్ ఉద్యోగులకు సవరించిన వేతనాలతో కూడిన కొత్త పే స్కేల్ వర్తింపజేస్తూ రాష్ట్ర పంచాయితీరాజ్ ఉన్నత శాఖ అధికారులు జీవో జారీ చేయడం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ జీవోతో రాష్ట్ర వ్యాప్తంగా 3972 మంది ఉద్యోగులకు ప్రయోజనం కలుగుతుంది. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుండి కొత్త పే స్కేల్ వర్తించనున్నట్లు జీవోలో పేర్కొన్నారు. ఫిక్స్‌డ్ టెన్యూర్ ఉద్యోగులు, ఫీల్డ్ మినిస్టీరియల్, సపోర్టింగ్ స్టాఫ్, మండల సమాఖ్య, కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు పే స్కేల్స్ నిర్ణయించారు. వారు నిర్వహిస్తున్న విధులు, విద్యార్హతల ప్రకారం పే స్కేల్స్ వర్తింపజేయనున్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ఉద్యోగులకు ప్రభుత్వం కొత్త సంవత్సరాది ఉగాది కానుకగా కొత్త పే స్కేల్ అమలుకు జీవో జారీ చేయడంతో గత 23 సంవత్సరాలుగా వారు కంటున్న కలలు, ఆశలు నెరవేరాయి. వీరిని కూడా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తారు. సెర్ప్ ఉద్యోగులు గ్రామల్లో సమర్థవంతంగా అమలు చేస్తున్న సేవలను గుర్తించిన ప్రభుత్వం వారికి ఎంతో ప్రయోజనం కల్పించే నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. సెర్ప్ ఉద్యోగుల జాబ్ చార్టు ప్రభుత్వం రూపొందించింది. గ్రామాల్లో మహిళా సంఘాలను ఏర్పాటు చేస్తారు. పొదుపు పాటించేలా చర్యలు తీసుకుంటారు. సంఘ సభ్యులకు సలహాలు, సూచనలు, శిక్షణ ఇస్తారు. స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే విషయమై చర్యలు తీసుకుంటారు. కుటీర పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తారు. ఆర్థికపరమైన అసమానతలు లేకుండా చూస్తారు. ప్రభుత్వం రూపొందించిన జాబ్‌చార్టు అమలులో సెర్ప్ ఉద్యోగులు క్షేత్ర స్థాయిలో చిత్తశుద్ధితో పనిచేస్తారు.

2001లో అప్పుడున్న ప్రభుత్వం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థను ఏర్పాటు చేసి అందులో పని చేసే వారిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించింది. వారి వారి కేడర్ ప్రకారం గౌరవ వేతనాన్ని అందజేశారు. ఐదు సంవత్సరాలకొకసారి తిరిగి రెన్యువల్ చేశారు. గ్రామాల్లో స్వయం సహాయక సంఘాల ఏర్పాటుతో పాటు ఎన్నో విధులు, బాధ్యతలను నిర్వహిస్తున్న తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. డిఎ, హెచ్ఆర్ఎ, పే స్కేల్, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆందోళనలు కూడా చేపట్టారు. ప్రభుత్వానికి వినతిపత్రాలు అందజేశారు. వారి విజ్ఞప్తి, పోరాటాల ఫలితంగా ముఖ్యమంత్రి కెసిఆర్ శాసనసభలో ఇచ్చిన హామీ అమలులో భాగంగా కొత్త పే స్కేల్ వర్తింపజేస్తూ జీవో జారీ చేశారు. నూతన పే స్కేల్ ప్రకారం సెర్ప్ ఉద్యోగులకు కనీస స్కేల్ రూ. 19,000 - 58,850, గరిష్ట స్కేల్ రూ. 51,320 - 1,27,310 వర్తించనుంది. కేడర్ ఉద్యోగాల ప్రకారం కొత్త పే స్కేల్ అమలు చేస్తుండడంతో ప్రభుత్వంపై అదనపు భారం కూడా పడనుంది. అయినప్పటికీ సీఎం కెసిఆర్ ఇచ్చిన హామీ అమలుకు కట్టుబడి జీవో జారీ చేయడం పట్ల సెర్ప్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆ సంఘం నాయకులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారం కావడంతో వారు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## పాతరోడ్డు పైనే కొత్తరోడ్డు?

(మొదటి పేజీ తరువాయి..)

అప్పుడు చెయ్యని రోడ్డు పనులు ఇప్పుడెందుకు చేస్తున్నారని ప్రయాణికులు పలు గ్రామాల ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. జలగలంఛ వద్ద కిలో మీటర్ వరకే రోడ్డు పాడై గుంతలు పడి ఉండెను. రోడ్డు మరమ్మత్తు పనుల్లో ఆ గుంతలను పూడ్చి వాహనాలు నడిచే విధంగా రోడ్డును నిర్మించారు. ఈ పనులు చేసి రెండు నెలలు కావస్తుంది. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు చేశారు. కానీ పసరా నుండి తాడ్వాయి మధ్యలో బీటీ రోడ్డు నిర్మాణం పనులు చేయడం ఏమిటో అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు పనులు చేస్తున్న సమయంలో హైవే శాఖ అధికారులు పనులను పరిశీలించిన దాఖలాలు లేవంటున్నారు. పసరా నుండి మొదలైన పనులు జలగలంఛ వరకు శుక్రవారం వరకు సాగాయి. రోడ్డు పనులను రోలింగ్ చేస్తూ నీళ్ళు చల్లి ఫ్లోర్లింగ్ చేస్తూ చేయాల్సి ఉంటుంది. కానీ మిషన్‌లతో బీటీ పోస్తూ రోలర్‌తో త్రొక్కిస్తున్నారు. ఆ పనులు పలస .. పలసగా నాణ్యత లేకుండా ఉన్నాయి. ఈ రోడ్డు పనులు పూర్తయిన తరవాత మూన్నాళ్ళ ముచ్చటగానే ఉండే విధంగా కనిపిస్తున్నాయి. పనుల పేరుతో కోట్ల నిధులు దుర్వినియోగం చేయడమేనని అంటున్నారు. కాంట్రాక్టర్ మాత్రం పనులను ఇష్టారాజ్యంగా చేస్తున్నారని, నాలుగు రోజులుగా పనులు చేస్తున్న క్రమంలో అధికారులు జాడ లేకుండా పోయారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ పట్టించుకొని ఈ రోడ్డు నిర్మాణ పనులపై దృష్టి పెట్టి నాణ్యతగా చేపించాలని ప్రయాణికులు కోరుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు కూడా పనులను పరిశీలించినట్లు అయితే కాంట్రాక్టర్ పనులు నాణ్యతగా చేసే అవకాశం ఉంటుందని అంటున్నారు.

## పరిశుభ్రమైన ఆహారం పెట్టాలని రోడ్డెక్కిన విద్యార్థులు

(మొదటి పేజీ తరువాయి..)

**ప్రిన్సిపల్‌కు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం:**

గతంలో కూడా భోజన వసతులు సరిగా ఉండడం లేదని నాణ్యతలేని ఆహారం వడ్డిస్తున్నారని అన్నారు. తాగే నీరు తినే ఆహారం కలుషితంగా ఉంటుందని తమకు పెట్టె భోజనం గేదేలు కూడా తినడం లేదని గేదెలకు పెట్టి నిరసన వ్యక్తం చేశారు. పిల్లల తల్లిదండ్రులు హాస్టల్ భోజనంపై ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకు పోయినా స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్ల చారు ఉడికీ ఉడకని అన్నం కూరలతో కడుపునిండా తినలేక పోతున్నామని ఉదయం టిఫిన్ కూడా సరిగా ఉండడం లేదని అన్నారు.

**జిల్లాకలెక్టర్ సంబంధిత అధికారులు స్పందించాలి:**

హాస్టల్ విద్యార్థులకు భోజనం సరిగా ఉండడం లేదని ప్రిన్సిపాల్‌కు లేదా ఎవరికైనా పిర్యాదు చేసిన విద్యార్థులను కావాలని వేదిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు తనికీలకు వచ్చినప్పుడే భోజనం బాగుంటుందని తర్వాత యదావిధిగా నాసిరకం భోజనమే పెడుతున్నారని తెలిపారు. తక్షణమే జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు చొరవ తీసుకుని నిర్వాకులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత తహశీల్దార్‌ది కాదట?

(మొదటి పేజీ తరువాయి..)

పిర్యాదు దారులు లేకుండా సర్వే చేయకుండా నేనే కలెక్టర్‌కు నివేదిక ఇచ్చానని తహశీల్దార్ చెప్పడంలో అంతర్యమేమిటీ ? ప్రభుత్వం భూములను కాపాడే అధికారులు తహశీల్దార్‌గా మీకు లేదని జర్నలిస్టులు అడుగగా కాపాడే బాధ్యత తహశీల్దార్‌ది కాదన్నట్లే తహశీల్దార్ నిర్లక్ష్యం సమాదానం చెప్పి దాటవేస్తు పోన్‌కట్ చేసుకున్నట్లు మండల జర్నలిస్టు సంఘం ప్రతినిధి విజయ్‌బాబు తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా ఎస్సై రాణాప్రతాప్ స్పందించి పనులను నిలిపివేసినట్లు తెలిపారు. ప్రభుత్వ భూమిని కాపాడాలని, ప్రభుత్వ భూమిని పట్టాచేసిన అధికారులపై త్వరలో ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్లు తెలిపారు.

## గిరివికాసం పథక లక్ష్యాన్ని వందశాతం పూర్తిచేయాలి

**- కలెక్టర్ వి.పి. గౌతమ్**



**ఖమ్మం, మార్చి 24 ప్రభాతవార్త:** గిరిజనుల అభ్యున్నతికి చేపట్టిన గిరివికాసం పథక లక్ష్యాన్ని వందశాతం పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం ఐడీఓసీలోని కాన్ఫరెన్స్ హాల్లో గిరివికాసం పథక అమలు పురోగతిపై ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రు, కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరివికాసం పథకం ద్వారా గిరిజనుల వ్యవసాయ భూముల అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో ఈ పథకం క్రింద 809 బ్లాకులను గుర్తించామని, 748 బ్లాకులను నీటి సర్వేకు భూగర్భజల శాఖకు నివేదిక పంపగా 695 బ్లాకులకు సర్వే నివేదిక సమర్పించాలని అన్నారు. 323 బోర్ వెల్స్, 68 ట్యూబ్ వెల్స్‌లకు అనుమతి ఇచ్చారని, 323 బోర్‌వెల్స్‌లకు ప్రతిపాదనలు సిద్ధంచేసి, 305లకు మంజూరులు ఇచ్చినట్లు, ఇప్పటి వరకు 261 బోర్‌వెల్స్ త్రవ్వకం పూర్తిచేసినట్లు ఆయన అన్నారు. అదేవిధంగా 234 బోర్‌వెల్స్‌నకు రూ. 144.72 లక్షలు ఇప్పటికి చెల్లించామని, 68 ట్యూబ్‌వెల్స్‌లకు గాను మంజూరులు ఇచ్చినట్లు, 53 ట్యూబ్‌వెల్స్ ఏర్పాట్లు పూర్తయినట్లు తెలిపారు. ఇప్పటికే 49 ట్యూబ్‌వెల్స్‌కు రూ. 100.67 లక్షలు చెల్లించినట్లు, 267 బ్లాకుల్లో మోటారుల స్థాపనకు గాను 190 చోట్ల పనులు పూర్తయ్యాయని అన్నారు. అటవీశాఖ అభ్యంతరాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకుని, ఏమైనా అభ్యంతరాలుంటే పరిష్కరించుకోవాలని, సమన్వయంతో లక్ష్యం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, ఎన్. మధుసూదన్, శిక్షణ సహాయ కలెక్టర్ రాధికగుప్తా, జిల్లా అటవీశాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డీఆర్డీవో విద్యాచందన, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కృష్ణానాయక్, ఆర్డీవోలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, ఎస్డీవో ప్రకాశరావు, రఘునాథపాలెం, ఏన్కూరు, సింగరేణి జెడ్పీటీసీలు యం. ప్రియాంక, బి. బుజ్జి, వి. జగన్, ఎఫ్ఆర్వోలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమికి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

**కొత్తగూడెం క్రైం, మార్చి 24 – ప్రభాతవార్త:** శ్రీరామనవమి, పట్టాభిషేకం తిలకించేందుకు భద్రాచలానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని, శ్రీరామనవమికి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 30వ తేదీన జరగబోయే నవమికి భక్తులు వేల సంఖ్యలో హాజరవుతారని, అందుకోసం పోలీస్ శాఖ మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ముందస్తు చర్యలు చేపట్టాలని, ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని, బందోబస్తు ప్రకారం కేటాయించిన విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్ ద్వారా నిరంతర ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ సాయి మనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు, భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్, డీఎస్పీలు రమణమూర్తి, వెంకటేష్, రాఘవేంద్రరావు, రెహమాన్, నందీరామ్ తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ పట్ల బిజెపిది అప్రజాస్వామిక చర్య

**-ప్రజాస్వామ్య మనుగడకే బీజేపీ ప్రమాదం**

**-రావులపల్లి రాంప్రసాద్**

**భద్రాచలం ప్రభాతవార్త:** సూరత్ కోర్టు తీర్పును సాకుగా చూపి రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడం అనైతిక అప్రజాస్వామిక చర్య అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ రావులపల్లి రాంప్రసాద్ తెలిపారు. బిజెపి రాహుల్ పట్ల వ్యవహ రించిన తీరును సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని, ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తాయ న్నారు.

న్యాయస్థానాలు తీర్పులు విషయంలో గతంలో అనేక సంఘటనలు జరిగాయని కానీ తీర్పు వచ్చిన 24 గంటల్లోనే పార్లమెంటరీ వ్యవస్థ ఇటువంటి నిర్ణయం తీసుకోవడం రాజకీయ కక్ష సాధింపేనని తెలిపారు. రాహుల్ పట్ల పార్లమెంటు కార్యనిర్వాహక వర్గం తీసుకున్న చర్యలను తక్షణం ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో బిజెపికి నూకలు చెల్లక తప్పదని ఆయన హెచ్చరించారు.

# ప్రారంభమైన రంజాన్ ఉపవాస దీక్షలు



గోవిందరావుపేట, ప్రభాతవార్త : మండల వ్యాప్తంగా శుక్రవారం రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం అయ్యాయి. ముస్లీం సోదరులు ఎంతో పవిత్రత భక్తి భావంతో ఈద్గాలలో ఉమ్మడిగా నమాజ్ చేశారు. రంజాన్ పండుగ వీరికి ఎంతో పవిత్రమైంది. ఉదయం సూర్యోదయం నుండి మొదలుకొని సాయంత్రం సూర్యాస్తమయం వరకు ఏమి ముట్టకుండా, తీసుకోకుండా ఎంతో నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు నెలరోజుల పాటు పూర్తి చేస్తారు. ఈ నెల రోజుల పాటు ముస్లీం సోదరులకు రాజకీయ నాయకుల సంఘాల పెద్దలు వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ఇఫ్తార్ విందు ఇస్తారు. పట్టణ ప్రాంతాలలో రంజాన్ పండుగ సందర్భంగా తయారు చేసే హలీంను బలవర్ధకమైన ఆహారంగా పరిగణించి పార్సిల్ తెప్పించుకుని ఇష్టంగా తింటారు. ఈ హలీం ముస్లీం సోదరులే కాకుండా హిందువులు కూడా భారీ స్థాయిలో ఖరీదు చేసి తింటారు. నెల రోజుల పాటు హలీం దుకాణాలు ఎంతో గిరాకీతో ఉంటాయి.

# పీడీఎస్‌యు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

నర్సంపేట, మార్చి 24, ప్రభాతవార్త మార్చి 26న వరంగల్‌లో పిడిఎస్‌యు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని పిడిఎస్‌యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలకంటి రాజేందర్ అన్నారు. శుక్రవారం నర్సంపేటలో అంబేద్కర్ సెంటర్‌లో పిడిఎస్‌యు కార్యాలయంలో పీడీఎస్‌యు ప్రస్తుత, పూర్వ విద్యార్థుల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ దేశంలో హిందు మతోన్మాద ఫాసిజం రోజు రోజుకు పెరిపోతున్నదని దీంతో దేశ లౌకిక వ్యవస్థతో పాటు, పౌరుల ప్రజాస్వామిక హక్కులు ప్రమాదంలో పడుతున్నాయని, ప్రశ్నించే గొంతులపై మతోన్మాద మూకల భౌతిక దాడులు పెరుగుతున్నాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విప్లవ, ప్రజాస్వామిక, విద్యార్థి మేధావులను అణిచివేస్తూ నిరంకుశ పాలనను కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, పిడిఎస్‌యు మాజీ జిల్లా సహాయ కార్యదర్శి ఈరెల్లి మల్లేషన మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కందికొండ లవకుమార్, మాజీ జిల్లా సహాయ కార్యదర్శి ల్యాదల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి సేవలను ప్రజలు వినియోగించుకోవాలి

చెన్నారావుపేట, మార్చి 24, ప్రభాతవార్త రోజు రోజుకు పలు రాయితీలు అందిస్తూ మెరుగైన సదుపాయాలు కల్పిస్తున్న ఆర్టీసి సేవలు ప్రజలు వినియోగించుకోవాలని ఖాదర్‌పేట గ్రామ సర్పంచ్ అనుముల కుమారస్వామి అన్నారు. నర్సంపేట ఆర్టీసి డిపో వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఖాదర్‌పేట గ్రామంలో దివ్యాంగుల బస్‌పాస్ మేళ ప్రజలవద్దకు ఆర్టీసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఆర్టీసి సేవలు ప్రస్తుతం ఆర్టీసి సేవలు మరింత అందుబాటులోకి వచ్చాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ఆర్టీసి పురోగతి సాధిస్తుందన్నారు. తక్కువ ఖర్చుతో సుఃఖవంతమైన ప్రయాణం జరుగుతుందన్నారు. ప్రైవేటు వాహనాల్లో వెళ్లి ఇబ్బందులు పడేకంటే ఆర్టీసి ప్రయాణం ఎంతో సురక్షితమన్నారు. అలాగే వికలాంగుల బస్‌పాస్ మేళ గ్రామాల్లో కొనసాగుతున్నందున అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వీరన్న, నర్సంపేట ఆర్టీసి డిపో సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, వార్డెన్, మైపాల్, మాధవ్, సిఆర్‌పి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శికి పరామర్శ

చెన్నారావుపేట, మార్చి 24, ప్రభాతవార్త కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్యను ఆ పార్టీ నాయకులు శుక్రవారం పరామర్శించారు. మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామ శివారు నెంబర్ వన్ కాలనికి చెందిన సదయ్య గురువారం రాత్రి మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం నుండి క్రింద పడడటంతో గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన వరంగల్‌లోని ఎంజిఎంలో చికిత్స పొందుతున్నారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ ఆసుపత్రికి చేరుకొని గాయపడ్డ బాధితున్ని పరామర్శించారు. వీరి వెంట జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమిరోద్దీన్, గ్రామ పార్టీ అధ్యక్షులు నర్సు నాయక్ తదితరులు ఉన్నారు.

## చెన్నారావుపేట వైద్యాధికారిణికి ఉత్తమ అవార్డు

చెన్నారావుపేట, మార్చి 24, ప్రభాతవార్త చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సరోజ ఉత్తమ అవార్డుకు ఎంపికైంది. క్షయన వ్యాధిగ్రస్తులను సకాలంలో గుర్తించి వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఉన్నటువంటి బాధితులకు సిబ్బంది సహకారంతో సకాలంలో మందులు పంపిణీ చేస్తూ మెరుగైన సేవలు అందిస్తున్నారు. ఇందుకు గాను ప్రభుత్వం జిల్లా స్థాయిలో ఉత్తమ వైద్యాధికారిగా ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం ఐఎంఏ హాల్‌లో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ ప్రావీణ్య, జిల్లా వైద్యాధికారి డా.వెంకటరమణ చేతుల మీదుగా అవార్డుతో పాటు ప్రశంస పత్రాన్ని అందుకుంది. జిల్లా స్థాయిలో అవార్డు రావడం పట్ల వైద్యాధికారిని సంతోషం వ్యక్తం చేశారు. తమ యొక్క సిబ్బంది సహకారంతోనే ఈ అవార్డు లభించిందన్నారు. అవార్డు అందుకున్న వైద్యాధికారిని సిబ్బంది అభినందించారు.

## చిరు ధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఖానాపురం, మార్చి 24, ప్రభాతవార్త మనం నిత్యం తీసుకునే ఆహారంతో పాటు చిరు ధాన్యాలను కూడా తీసుకున్నట్లయితే వివిధ రకాల రోగాల భారిన పడకుండా ఆరోగ్యంగా ఉండవచ్చని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమ అన్నారు. మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సర్పంచ్ శాఖమూరి చిరంజీవి హరిబాబుతో అన్నప్రసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రమ మాట్లాడుతూ మార్చి 21 నుండి ఏప్రిల్ 3 వరకు పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో చిరు ధాన్యాల అవశ్యకతను గురించి ప్రజలందరికి తెలిసేలా చేయడమే ముఖ్య ఉద్దేశమని అన్నారు. చిరు ధాన్యాలను ప్రతి ఒక్కరు తమ భోజనలలో చేర్చడం ఎంతో ముఖ్యమని అన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో చేతులను శుభ్రపరచడం గురించి అవగాహన పరిచినట్లు తెలిపారు.

## అభివృద్ధికి తొలిమెట్టు గ్రామపంచాయతీలు

చెన్నారావుపేట, మార్చి 24, ప్రభాతవార్త గ్రామపంచాయతీలో అభివృద్ధిలో తొలిమెట్టుగా నిలుస్తాయని ఎంపీపీ బాదావత్ విజేందర్ అన్నారు.జాతీయ పంచాయతీ పురస్కారాల అవార్డుల ప్రధానో వస్తావా కార్యక్రమం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం 9 అంశాలపై గ్రామాలను ఉత్తమం పురస్కారాల కోసం ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగానే ఆయా విభాగాల్లో మెరుగైన ఫలితాలు సాధించిన గ్రామాలను ఎంపిక చేశారు.ఇందులో భాగంగానే మండలంలోని ఖాదర్ పేట, లింగాపురం, పాపయ్యపేట,బోడ మాణిక్య తండా 16 చింతల తండా కాలనీ తండా గ్రామాలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో జడ్పీ టిసి భానుతుపత్తి నాయక్, ఎంపీడీవో భారతి, శ్రీధర్ రాజు పాల్గొన్నారు.

## జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవం

గోవిందరావుపేట ప్రభాతవార్త : గోవిందరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదిక భవన్‌లో శుక్రవారం మండల స్థాయి జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని 18 పంచాయతీలకు గాను 15 పంచాయతీలను మండల స్థాయి ఉత్తమ పంచాయతీలుగా ఎంపిక చేసి ఆయా పంచాయతీల సర్పంచ్‌లు మరియు కార్యదర్శులకు శాలువాలతో సన్మానించి మెమొంటోతో పాటు ప్రశంసాపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ అధికారి డీఆర్‌డీవో నాగపద్మజ మాట్లాడుతూ .. 9థీమ్‌లో కేటగిరి పరిశీలన జరిపి ఉత్తమ ప్రతిభ కనబరిచిన నాలుగు స్థానాల్లో నిలిచిన గ్రామపంచాయతీలను గుర్తించడం జరిగిందని జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన అన్ని కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో వ్యవహరించి మండల ప్రతిష్టను జిల్లా స్థాయిలో గుర్తింపు వచ్చేలా పని చేశారని అన్నారు. సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఎంపీటీసీలు, ఎంపీపీ తహసిల్దార్ అంతా సమన్వయంతో పనిచేయబట్టే విజయం సాధించామన్నారు. ఇది సమిష్టి విజయమని ఇక ముందు కూడా ఇలాగే కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అధ్యక్షులు, ఎంపీడీవో జే.ప్రవీణ్‌కుమార్, అల్లం రాజకుమార్ తహసిల్దార్, ఎంపీవో సాజిదాబేగం, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




## ప్రతి గ్రామం ఆదర్శ గ్రామంగా వెలుగొందాలి: ఎమ్మెల్యే పెద్ది



నల్లబెల్లి, మార్చి 24, ప్రభాతవార్త ప్రతి గ్రామం ఆదర్శ గ్రామంలుగా తీర్చిదిద్దుకొని పోటీ తత్వంతో అభివృద్ధి పథంలో వెలుగొందాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని రాంపూర్ గ్రామంలో జరిగిన జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో ప్రతి గ్రామం అభివృద్ధిలో ముందుండే విధంగా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని ఆయన కోరారు. ఉత్తమ గ్రామపంచాయతీలుగా మండలంలోని రాంపూర్, నందిగామ, నారక్కపేట గ్రామాలు ఎంపిక కాగా ఆ గ్రామ సర్పంచ్‌లు చింతపట్ల సురేష్, నాగులగాణి సలేంద్ర నాగేశ్వర్‌రావు, వక్కల మల్లక్కలకు జ్ఞాపికను అందజేయడంతో పాటు ప్రశంస పత్రాన్ని అందజేసి సన్మానించారు. మిగతా కొన్ని గ్రామ పంచాయతీలకు ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, వైస్ ఎంపిపి గండె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, ఎంపిడివో విజయ్‌కుమార్, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు నానబోయిన రాజారాం, కార్యదర్శి శ్రీదేవి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, మల్టీ పర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



చెన్నారావుపేట, మార్చి 24, ప్రభాతవార్త రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ షీటీమ్ ఇన్‌స్పెక్టర్ సంజీవరావు అన్నారు. ఈ మేరకు స్థానిక ముగ్గుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో వరంగల్ షీటీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం సైబర్ నేరాలు విద్యార్థులపై జరిగే అఘాయిత్యాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న సంజీవరావు మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు కళాశాల స్థాయిలో నేరాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. ఇందుకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ఈవిటీజింగ్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. అలాగే ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు పెట్టడంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతేగాక ఆన్‌లైన్ మోసాలు, భౌతిక దాడులు, వేధింపులను నిరోధించాలన్నారు. విద్యార్థులు ఇలాంటి వాటికి దూరంగా ఉండి చదువులపై దృష్టి పెట్టాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా విద్యార్థులు షీ టీమ్ బృందాన్ని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జానకి, కళాశాల డైరెక్టర్ శంకర్‌రెడ్డి, సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ స్వాతి, విద్యాసాగర్, వేణుగోపాల్‌రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలుకు సన్నద్ధం కావాలి



చెన్నారావుపేట, మార్చి 24, ప్రభాతవార్త యాసంగిలో ధాన్యం కొనుగోలుకు గ్రామైఖ్య సంఘాలు సిద్ధంగా ఉండాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కందకట్ల సరిత అన్నారు. స్థానిక మండల సమాఖ్యలో అక్షయ రైతు ఉత్పత్తిదారుల సమావేశం కిర్ల సృజన అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వడగండ్ల అకాల వర్షాలతో పంటలు దెబ్బతిని రైతులు నష్టపోయారన్నారు. ఇందుకు ప్రభుత్వం అండగా నిలువడం సంతోషమన్నారు. కాగా అక్షయ ఉత్పత్తి సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఇందుకు ప్రభుత్వం నుండి తగిన సహకారం ఎల్లప్పుడు ఉంటున్నందున ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎంలు ముక్కెర ఈశ్వర్, శ్రీనివాస్, మహిళా రైతులు, డైరెక్టర్లు నిర్మళ, అనిత, చిన్ని, స్వర్ణ కట్టయ్య, మాణిక్యం, మంజుల పాల్గొన్నారు.




## జగ్గన్నపేట పంచాయతికి పురస్కారం

ములుగు, మార్చి 24, ప్రభాతవార్త :



ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామ పంచాయతీకి జాతీయ పంచాయతీ పురస్కారం రావడం జరిగింది. ఈ మేరకు ములుగు గిరిజన్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, ఎంపీడీఓ ఇక్బాల్ చేతుల మీదుగా అవార్డును సర్పంచ్ సువర్ణ రాణికి, పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ విజయ్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. కాగా పంచాయతీ పురస్కారానికి ఎంపికైన సందర్భంగా గ్రామ సర్పంచ్‌కి పలువురు అభినందనలు తెలిపారు.

## అశోక్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన గుమ్మడి

మంగపేట మార్చి24, ప్రభాతవార్త


మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన తెలంగాణా జన సమితి మంగపేట మండల కన్వీనర్ పొలసాని అశోక్‌రెడ్డి ఇటీవలె అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన శుక్రవారం దశధిన కర్మలకు హాజరై వారి కుటుంబ సభ్యును పరామర్శించి ధైర్యం చెప్పారు ఎస్టీసెల్ ములుగు జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, తెలంగాణా రాష్ట్రం కోస ం అనేక ఉధ్యమాలు చేసిన ఘనత అశోక్‌రెడ్డికి చెందుతుందనిసోమయ్య అన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, మండల ఉపాధ్యక్షులు తూడి భగవాన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అయ్యోరి యానయ్య, బ్లాక్ ఉపాధ్యక్షులు ధూళిపాళ్ళ బాలక్రిష్ణ, బీసీసెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, సీనియర్ నాయకులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, ఇతర కాంగ్రేస్ పార్టీ నాయకులు హాజరయ్యారు.

## మదనపల్లిలో కంటి వెలుగు ప్రోగ్రాం ప్రారంభం

### కంటి వెలుగు ప్రోగ్రాంను వినియోగించుకోవాలి
### ఎంపీటీసీ పోరిక విజయ రాం నాయక్
### మదనపల్లి సర్పంచ్ పోరిక రాం కుమార్

ములుగు, మార్చి 24, ప్రభాతవార్త :

కంటి వెలుగు ప్రోగ్రాంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, గ్రామ సర్పంచ్ పోరిక రాం కుమార్‌లు అన్నారు. ములుగు మండలంలోని మదనపల్లిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు ప్రోగ్రాంను శుక్రవారం వారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు కంటి పరీక్షలు చేయించుకొని పలువురికి మార్గదర్శకులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల కంటి వ్యాధులను దూరం చేసేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. ప్రీతి, ఏఎన్ఎం కల్పన, ఆశా కార్యకర్తలు,



## పెండింగ్ బిల్లులు చెల్లించాలని నిరసన

ములుగు, మార్చి 24, ప్రభాతవార్త :




ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక పెండింగ్ బిల్లులు చెల్లించాలని ములుగు జిల్లా కేంద్రంలోని డిటిఓ కార్యాలయం ముందు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఏయిడెడ్ ఉపాధ్యాయులకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించ లేదని, ఇతర ఉపాధ్యాయులకు సప్లిమెంటరీ వేతనాలు, పీఆర్సీ బకాయిలు, సెలవు వేతనాలు, పెన్షనరీ బకాయిలు, మెడికల్ రీయింబర్స్ మెంట్, టిఎస్‌జిఎల్ఐ, జిపిఎఫ్ క్లైయిములు తదితర బిల్లులన్నీ పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. ప్రతి నెల 1 వ తేదీన వేతనాలు విడుదల చేయాలని, మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న గ్రాంట్ ఇన్ ఏయిడ్ ఉపాధ్యాయుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని, ఇతర పెండింగ్ చెల్లింపులు విడుదల చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అనంతరం డిటిఓకు పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు గొప్ప సమ్మారావు, రెడ్డి వాసుదేవ రెడ్డి, గన్‌రెడ్డి ఆదిరెడ్డి, రేగ నరేందర్ కుమార్, హట్కర్ సమ్మయ్య, పల్లె నాగరాజు, జక్కుల వెంకట స్వామి, పోడెం సమ్మయ్య, గుల్లగట్టు సంజీవ, అన్నవరం రవికాంత్, ఎండీ. కీర్మాణి, జెట్టి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లంపల్లి పంచాయతీకి రెండు అవార్డులు

### అవార్డులు అందజేసిన ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి

ములుగు, మార్చి 24, ప్రభాతవార్త :



ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామానికి మండల లెవల్ రెండు అవార్డులు దక్కాయి. ఈ అవార్డును ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, ఎంపీడీఓ ఇక్బాల్ చేతుల మీదుగా సర్పంచ్ చంద కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం అవార్డు అందుకున్నారు. మల్లంపల్లి గ్రామాభివృద్ధికి సర్పంచ్ చంద కుమార స్వామి, పంచాయతీ కార్యదర్శి పోలు రాజులతో పాటు గ్రామ పంచాయతీ పాలక విభాగం ఎంతో కృషి చేశారు. 9 థీమ్‌లకు గాను 27 అవార్డులు కేటాయించగా మండల్ లెవల్ లో మల్లంపల్లికి రెండు అవార్డులు అందజేయడం జరిగింది. ఈ అవార్డు ఎంపిక పట్ల గ్రామస్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు హర్శం వ్యక్తం చేశారు. కాగా గ్రామాభివృద్ధికి పాటు పడటంతో పాటు జిల్లాలో పంచాయతీ కార్యదర్శులు, టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన పోలు రాజుకు పీఆర్టీయుటిఎస్ రాష్ట్ర నాయకులు, కలాం ఫౌండేషన్ ఆర్గనైజర్ పెండ్యాల సలేంద్రం, సీనియర్ జర్నలిస్టు పెండ్యాల ఇందిరా దేవిలు అభినందనలు తెలిపారు.

## మల్లన్నను దర్శించుకున్న ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం

ఐనవోలు,మార్చి24,ప్రభాతవార్త



ఐలోని శ్రీమల్లికార్జున స్వామివారిని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, ఆలయ అర్చకులు వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్నాక శేషవస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు,వైస్ ఎంపీపీ తంపుల మోహన్ తదితరులు ఉన్నారు.

## కార్మికుల ఆరోగ్యమే సింగరేణి ప్రగతికి మార్గం

కొత్తగూడెం, మార్చి 24 - ప్రభాతవార్త:

సింగరేణి యాజమాన్యం తమ కార్మికుల, వారి కుటుంబాల సంక్షేమానికి ఎంతో ఖర్చు చేస్తున్నామని ప్రకటనలకే పరిమితమైంది తప్ప సంక్షేమం పట్ల ఏమాత్రం శ్రదనద చూపడం లేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూఇనియన్ (ఏఐటీయూసీ) నాయకఉలు వంగా వెంకట్, వీరస్వామిలు ఒక ప్రకటనలో యాజమాన్యాన్ని దుయ్యబట్టారు. గత మూడు నెలలుగా సింగరేణి ప్రధాన ఆస్పత్రి, సింగరేణి ఏరియా ఆస్పత్రుల్లో బీపీ, షుగర్, గుండె, కిడ్నీ పక్షవాతానికి సంబంధించిన ప్రాణాలు నిలిపే మందులు, అదే విధంగా సాధారణ మందులు, విటమిన్ ట్యాబ్లెట్లు కొరత వల్ల కార్మికులు, రిటైర్డ్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు బయట కొనుక్కోలేక రోగాల బారిన పడి నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పలుమార్లు ఆస్పత్రి వర్గాలకు తెలిపినా పట్టించుకోవడం లేదని, కార్పోరేట్ ఆస్పత్రుల్లో రాసిన మందులకు బదులుగా సబ్సి ట్యూట్ మందులు ఇస్తున్నందున రోగాలు తగ్గకపోగా సైడ్ ఎఫెక్టుకు రోగులు గురవుతున్నారని, యాజమాన్యం తపనఉపడు విధానాలను దుయనయబట్టారు. ఈ మేరకు డైరెక్టర్ (పా)కు ఈ విషయాలను తెలుపుతూ లేఖ రాశారు.

## రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం



జూలూరుపాడు, మార్చి 24 - ప్రభాతవార్త:

పవిత్ర రంజాన్ మాసపు నెలవంక గురువారం సాయంత్రం కనిపించడంతో మండల పరిధిలోని జూలూరుపాడు, పాపకొల్లు, నర్సా పురం మసీదుల్లో ప్రత్యేక తరావి సున్నత్ నమాజ్‌లు ప్రారంభించారు. మసీదుల్లోని మౌల్విసాహెబ్, ఆఫీజ్, ఆలీమ్‌ల ఆధ్వర్యంలో పవిత్ర ఖురాన్ పఠనం చేస్తూ ప్రత్యేక నమాజ్ చేశారు. రంజాన్ మాసపు 30 రోజుల వరకు తరావి నమాజ్‌లు జరుపుతారు. ఈ ఏడాది ముస్లీంలకు అత్యంత ప్రీతికరమైన శుక్రవారం తెల్లవారు జామున నుంచి రోజా ఉపవాసం, సహిరి దీక్షలు ప్రారంభించారు. తెల్లవారు జామున 4.30 గంటల నుంచి సాయంత్రం 6.10 గంటలకు ప్రతీరోజు ఉపవాస దీక్షలో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం ఇఫ్తార్ కార్యాలయంలో పాల్గొంటారు. ఇలా నెల రోజుల పాటు కఠినమైన ఉపవాస దీక్షలు ఉండి ప్రత్యేక నమాజులు జరుపుకుంటూ, పేదలకు తమ వంతు దానధర్మాలు చేస్తూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షను కొనసాగిస్తారు. ముస్లీంలు ఎంతో పవిత్రంగా కొలిచే గ్రంథమైన ఖురాన్ రంజాన్ నెలలోనే అవతరించిందని ముస్లీం నమ్మకం. స్వర్గం నుంచి ఖురాన్ గ్రంథాన్ని అందించినందుకు, మహ్మద్ ప్రవక్త యొక్క ఆచరణలు పాటిస్తూ సూర్యోదయం కంటే గంట ముందు నుంచే సూర్యాస్తమయం వరకు ఉపవాస దీక్షలు ఉంటూ అల్లాకు కృతజ్ఞతలు తెలిపారు.

## రేపు సుజాతనగర్‌లో జీఎస్ఆర్ ట్రస్టు మెగా హెల్త్ క్యాంపు

సుజాతనగర్, మార్చి 24 - ప్రభాతవార్త:

డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్, రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత మెగా హెల్త్ క్యాంపును ఆదివారం నాడు సుజాతనగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు ట్రస్టు మేనేజర్ చంద్రగిరి అంజి, ట్రస్టు మెంబర్, మార్కెట్ యార్డు డైరెక్టర్ బోడా హరినాయక్‌లు తలెఇపారు. మండలంలోని వివిద పంచాయతీల నుంచి ప్రజలు హెల్త్ క్యాంపునకు హాజరు కావాలని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు క్యాంపు ఉంటుందని చెప్పారు. ఉచిత కన్స లేషన్, ఉచితంగా మందులు అందించడంతో పాటు శస్త్రచికిత్స లు అవసరం ఉన్న వారికి కూడా ఉచితంగా చేయిస్తారని అన్నారు.

## చంద్రుగొండలో ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం

చంద్రుగొండ, మార్చి 24 - ప్రభాతవార్త:

ప్రపంచ క్షయవ్యాధి దినోత్స వాన్ని చంద్రుగొండ పీహెచ్‌సీ లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ, మానవహారం, ప్రతిజ్ఞ చేశారు. డాక్టర్ కనకం తనూజ పాల్గొని మాట్లాడారు. 2025 నాటికి క్షయ వ్యాధి నిర్మూలించాలని, మనందరి పంతం టీబీ అంతం అని అన్నారు. ప్రతీ ఒకనకరూ బాధ్యతగా పనిచేయాలని, ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాజ్యసభ సభ్యులు పార్ధసారధిరెడ్డి పంపించిన న్యూట్రిషన్ ఫుడ్ కిట్స్‌ను మండలంలోని టీబీ వ్యాధిగ్రస్తులకు అందించారు.

# సమగ్ర పంటల బీమా పథకం అమలు చేయాలి

ప్రభాతవార్త/ప్రతినిధి- హన్మకొండ: తుఫాను కారణంగా అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు తక్షణమే 20000 ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ముందు వివిధ సంఘాల నాయకులు రైతు సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ అరగంట సేపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం జిల్లాలో అకాల వడగళ్ల వర్షం వల్ల రైతులు తమ పంటలను నష్టపోయారని వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎకరానికి పదివేల రూపాయలు మాత్రమే ప్రకటించారు. కానీ రైతులు ఒక ఎకరంలో పంట పెట్టుబడి 20 నుండి 25000లకు పైగా ఖర్చు పెడతారు వారి రాష్ట్ర



ముఖ్యమంత్రి ప్రకటించిన పదివేలు దేనికి సరిపోతాయని వారు ప్రశ్నించారు. ఈ యాసంగి సీజన్లో పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి భీభత్సం వల్ల వేలాది ఎకరాల్లో పంట నేల పాలు అయిందని రైతులకు కోట్ల రూపాయల నష్టం జరిగితే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పరిహారం ఇదేనా అని వారు ప్రశ్నించారు. ధర్నా అనంతరం రైతు సంఘాల నాయకులు అడీషనల్ కలెక్టర్ శ్రీవాత్సవకి వినతిపత్రం ఇచ్చారు. అఖిల భారత కిసాన్ మహాసభ జిల్లా అధ్యక్షులు సుదమల్ల భాస్కర్, సంయుక్త కిసాన్ మహాసభ జిల్లా అధ్యక్షులు వల్లందాస్‌కుమార్, ఎండి.ఇస్మాయిల్, ఒడెల రాజయ్య, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




## వెంటనే జాబ్ క్యాలెండర్ షెడ్యూల్ ప్రకటించాలి

ప్రభాతవార్త/ప్రతినిధి-హన్మకొండ: వెంటనే జాబ్‌క్యాలెండర్ షెడ్యూల్ ప్రకటించాలని టీఎస్పీఎస్ చైర్మన్ రాజీనామా చేయాలని అలాగే సెక్రటరి పిఎ పేపర్ లీకేజీలో నిందితుడు కాబట్టి సెక్రటరీని తొలగించాలని విసికే రాష్ట్ర అధ్యక్షులు డా. జిలుకర శ్రీనివాస్ అన్నారు. టీఎస్‌పిఎస్ సిబ్బందిలోని అవుట్ సోర్సింగ్ పద్ధతిని రద్దు చేయాలి. ఆ ఖాళీలకు కూడా నోటిఫికేషన్ ఇవ్వాలి. ఆ లోపు ప్రభుత్వంలోని వివిధ శాఖలలో పని చేస్తున్న సమర్ధవంతులు, నిజాయితీపరులైన ఉద్యోగులను డిప్యూటేషన్ పద్ధతిలో నియమించాల న్నారు. నియమాకాలలో జాప్యాన్ని నివారించడానికి, సిట్ విచారణ పేరుతో కాలయాపన కాకుండా జాగ్రత్త వహించాలన్నారు. అందుకే సిట్ దర్యాప్తుతో సంబంధం లేకుండా, ఇప్పటిదాక నిర్వహించిన పరీక్షలకు పకడ్బందీగా మళ్లీ నిర్వహించి వెంటనే ఫలితాలు వెల్లడించాలి. నియమకా ఉత్తర్వులు జారీ చేయాలన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలకు గడప గడపకు చేరవేయాలి

ప్రభాతవార్త/ప్రతినిధి- హన్మకొండ:



కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేయాలని ఏప్రిల్ ఆరు నుండి బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించనున్న గ్రామ గ్రామానికి ఓబీసీ గడపగడపకు బిజెపి కార్యక్రమం ద్వారా విస్తృతంగా పర్యటించాలని బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ వ్రేణకులకు పిలుపునిచ్చారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు నాంపెల్లి శ్రీనివాస్, అధ్యక్షతన ఓబీసీ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు హాజరై మాట్లాడుతూ తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, వివిధ సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఒక ముఖ్య ఉద్దేశంతో ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను చేరువ చేయాలనే ఉద్దేశంతో గ్రామ గ్రామానికి ఓబీసీ–గడపగడపకు బిజెపి అనే ఒక మహత్తరమైన కార్యక్రమం నిర్వహిస్తున్నాము కావున భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఓబీసీ మోర్చా నాయకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రానున్న ఎన్నికలలో ఓబీసీలందరు బిజెపికి అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి పూర్ణచారి, గాజుల సంపత్, బాసాని సోమరాజు, గడవ శివ, నర్మెట్ట శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి ఆర్థికసాయం

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 24 ప్రభాతవార్త : ఆరోగ్యపరంగా కుటుంబ కష్టాలలో ఉన్న పేద విద్యార్థినికి ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునారి శేషు గద్దె నర్సయ్య రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. కాజీపేట అంబేద్కర్ నగర్‌కు చెందిన పోగుల వినతికి ఆర్థికసాయం చేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా కష్టాలలో ఉన్నవారిని ఆదుకోవడానికి ప్రజావేదిక గద్దె రమాదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రయత్నిస్తామని వారు తెలిపారు. పేద ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వ పథకాలు మరింత విస్తృతి జరగాలని అభిప్రాయపడ్డారు. దాతలు ముందుకు వచ్చి కష్టాలలో ఉన్న విద్యార్థిని ఆదుకోవాలని విజ్ఞప్తిచేశారు.




## పీహెచ్‌డీ అర్హతసాధించిన అభ్యర్థులనుంచి దరఖాస్తులకు ఆహ్వానం

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 24 ప్రభాతవార్త : కాకతీయ విశ్వవిద్యాలయం ఇటీవల వివిధ సబ్జెక్టులలో నిర్వహించిన పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరుతూ విశ్వవిద్యాలయ వివిధ విభాగాల డీన్‌లు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ప్రవేశాల డైరెక్టరేట్ సంచాలకులు ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత సాధించిన అభ్యర్థులు ఏప్రిల్ 10వ తేదీలోపు సంబంధిత డీన్‌లకు దరఖాస్తులు సమర్పించాలని ఆయన ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ చూడవచ్చునని తెలిపారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

రాయపర్తి, మార్చి 24, ప్రభాతవార్త



మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు బొజ్జన కృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా శుక్రవారం వారి కుటుంబాన్ని ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి బెస్ట్ ఫ్రెండ్స్ సర్వత సొసైటి ఫౌండేషన్ తరుపున పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు బెస్ట్ ఫ్రెండ్స్ వ్యవస్థాపక సభ్యులు పులి దేవేందర్, వెంగల సదానందంలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫౌండేషన్ సభ్యుల అభిప్రాయం ప్రకారం ప్రతి సభ్యుడికి అనుకోకుండా సంఘటన జరిగినట్లయితే ఇదే విధంగా ఆర్థిక సహాయం అందజేస్తామని అన్నారు. బెస్ట్ ఫ్రెండ్స్ సర్వ థ సొసైటి ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా తమ సేవలను విద్య, వైద్యం, వృద్ధులు, అనాథ పిల్లలకు కళాకారులకు, తమ ఫౌండేషన్ ద్వారా సేవలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. బెస్ట్ ఫ్రెండ్స్ సభ్యులు బోనగిరి కుమార్, శంకేషి ప్రభాకర్, నాగెల్లి కుమారస్వామి, దైనంపల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## గుణాత్మక సమాచారం సేకరించండి

### -కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 24 ప్రభాతవార్త :




గుణాత్మక సమాచారం సేకరించండి అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల సెమినార్ హాల్‌లో నిర్వహించిన జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్లకు గ్రామీణ గృహ సర్వే ఒకరోజు కార్యశాల సమన్వయ అధికారి ఆచార్య ఈసం నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ యూత్ అండ్ స్పోర్ట్స్ వారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సర్వేలోని వివిధ అంశాలను డాక్యుమెంట్ చేయాలని, గ్రామీణ పట్టణ ఆదివాసీ ప్రాంతాల వారిగా సర్వే ఉండాలని, అక్షరాస్యత, ఉద్యోగితపై కూడా ఉండాలని, క్షేత్రస్థాయిలోజరుగు ఈ సర్వేతో ప్రజల జీవన ప్రమాణాల్లో సామాజిక మార్పులు వచ్చే విధంగా ఉండాలని, దీంతోపాటు ప్రజల్లో ఉన్న వ్యసనాలు, మూఢనమ్మకాలు, మూఢ విశ్వాసాలపై కూడా జాగృతం చేయాలని, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, మంచి వనరులు అని, జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి అవార్డులు రావడం వెనుక వలంటీర్ల సేవలు చాలా ఉన్నాయన్నారు. డాక్టర్ శ్రీనివాసరావు, ప్రసన్నకుమార్,డా.శివనాగ శ్రీనివాస్, మాస్టర్ ట్రెయినర్ డా.ప్రేమసాగర్‌తోపాటు వివిధ కళాశాలల ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీపై అక్రమ కేసులను నిరసిస్తూ కాంగ్రెస్ ధర్నా

ప్రభాతవార్త/ప్రతినిధి- హన్మకొండ: రాహుల్‌గాంధీపై అక్రమ కేసులను నిరసిస్తూ కాంగ్రెస్ ధర్నా అధికారంలో ఉన్న బిజెపి కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీపై అక్రమంగా కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ నిర్వహించడంలో కాజీపేట పోలీసులు అరెస్టు చేసి కేసులు పెట్టడం జరిగిందని జంగా రాఘవరెడ్డి అన్నారు. ప్రపంచంలో గొప్ప ప్రజాస్వామిక దేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో బిజెపి ప్రజల మధ్య కులాలు, మతాల పేరుతో చిచ్చు పెడుతోందని మైనార్టీ వర్గాలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని మండిపడ్డారు. ఇష్టారాజ్యంగా పెట్రోల్, డీజిల్, గ్యాసధరలు పెంచిందని అన్నారు. పోరాడి సాధించుకున్న కార్మికుల



హక్కులను కాలరాస్తుందని, రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని బిజెపి ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతున్న కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీపై అనేక తప్పుడు కేసులతో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని రాఘవరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ జక్కుల రమా రవీందర్‌యాదవ్, 63వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ విజయశ్రీ రజాలి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు కోటేశ్వర్, బోయినికుమార్‌యాదవ్, హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రేవల్లె రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పంటపొలాలను తిరిగి సందర్శించిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దే

**-ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

నర్సంపేట, మార్చి 24, ప్రభాతవార్త

పంట పొలాలను తిరిగి స్వయంగా తానే రైతుల బాద తెలుసుకున్న ఘనత కేవలం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. రైతుల కళ్లల్లో కన్నీళ్లను ఆపిన రైతుబంధవుడైన మన రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు. ఎకరాకు రూ.10వేల ఇన్పుట్ సబ్సిడీ మంజూరు చేస్తూ సర్వేకు సంబందిత అధికారులకు సీఎం ఆదేశం... నర్సంపేట నియోజకవర్గానికి సంబంధించి ప్రాథమిక నివేదిక ప్రకారం 32193 ఎకరాల వివిధ రకాల పంట నష్టం.. ఇంకా వడగండ్ల వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ వారు హెచ్చరించారు. కావున మిగతా పంటల రైతులు అప్రమత్తంగా ఉండాలి. రాజకీయాలకు సంబంధం లేకుండా రైతే కేంద్రం సర్వేలు నిర్వహించాలి అని అధికారులకు ఆదేశాలు ఇచ్చాము. నర్సంపేట నియోజకవర్గములోనే ఎక్కువ నష్టపోయిందని ముఖ్యమంత్రి అన్నారు. పదివేల పీవీసీ పైపుల యూనిట్లను అదేవిధంగా పదివేల టార్పలిన్ పైపుల యూనిట్లను, అదేవిధంగా పదివేల టార్పలిన్ యూనిట్లను



సబ్సిడీ రూపంలో నియోజకవర్గ రైతులకు అందజేయాలని గౌరవ సీఎం కేసిఆర్ వెల్లడి.. ప్రెస్ మీట్‌కే పరిమితమైన ప్రతిపక్ష పార్టీల అధ్యక్షులు బండి సంజయ్, రేవంత్‌రెడ్డిలు, ఇప్పటి వరకు ఒక్క పంట చేను పరిశీలించి, ఒక్క రైతును కూడా ఓదార్చిన పాపాన పోలేదన్నారు. స్వయంగా సీఎం వచ్చి సుడిగాలి పర్యటన చేసిన కూడా ప్రతిపక్ష వాళ్లకు కనీస సోయి లేదు. మీడియాలో వార్తల కోసం పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారు. దమ్ముంటే రేవంత్‌రెడ్డి, బండి సంజయ్‌లు నర్సంపేటకు రండి, ఎంత నష్టం జరిగిందో మీకు తెలుస్తుందన్నారు. ఎన్‌డీఆర్ఎఫ్ నిధుల నుండి ఒక్క పైసా కూడా తెలంగాణకు ఇవ్వలేదు. ఎన్‌డీఆర్ఎఫ్ నిధులు, 1816 కోట్లు విడుదల చేస్తే కేవలం ఎన్నికలు జరిగే ఐదు రాష్ట్రాలకు మాత్రమే ఇచ్చారు. వ్యవసాయం వదిలిపెట్టి రైతులను భూమికి వేరుచేయ్యాలని చేసే పార్టీయే బిజెపి పార్టీ రేవంత్, బండిలది జండాలే వేరు కానీ ఎజెండా మాత్రం ఒక్కటే. అన్నారు. మన ప్రాజెక్టులపై వ్యతిరేకంగా లేఖలు రాసేవారు. మన పార్టీ వాళ్లు ఎలా అవుతారు. కేంద్రం నుండి రూపాయి వచ్చేది లేదు. సచ్చేది లేదు. కేసిఆర్ ఇచ్చే సహాయం సరిపోతలేదు. అంటున్న బండి సంజయ్ దమ్ముంటే ఇంత కన్న ఎక్కువ తీసుకురా... కేంద్ర ప్రభుత్వం విధానాల వల్లే పంటల ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. సీసీఐను నిర్వీర్యం చేస్తాం అన్న ప్రకటన వల్ల పత్తి ధర పతనం అయ్యింది. ఈ రాష్ట్రంలో వ్యవసాయాన్ని గౌరవ ప్రదంగా జరిగేలా చేసేది రైతులు ఆత్మగౌరవంగా బ్రతికేలా చూసేది ఒక్క కేసిఆర్ మాత్రమేనని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మాజీ ఎంపిపి నల్లా మనోహర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి రాష్ట్ర కమిటి సభ్యులు రాయిడి రవీందర్‌రెడ్డి, చెన్నారావుపేట రైతు సమన్వయ సమితి కన్వీనర్ బుర్రి తిరుపతి, నాయకులు గుంటి కిషన్, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, కుమారస్వామి, శ్రీధర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోసగించడంలో ముఖ్యమంత్రి కేసిఆర్ దిట్ట- రేవూరి

నర్సంపేట, మార్చి 24, ప్రభాతవార్త

ప్రజలలో బీఆర్ఎస్ పట్ల వ్యతిరేకత పెరిగిందని, మభ్యపెట్టి మోసగించడంలో ముఖ్యమంత్రి కేసిఆర్ దిట్ట అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ శాసన సభ్యులు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలో బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలు వడగండ్ల వానతో నష్టపోయిన పంటలను సందర్శించి రైతులను పరామర్శించి వారికి భరోసా కల్పించి ఆదుకోవాడానికి ముఖ్యమంత్రి కేసిఆర్ గురువారం అడవిరంగాపురం గ్రామానికి రావడాన్ని భారతీయ జనతా పార్టీ స్వాగతిస్తుందని కానీ ముఖ్యమంత్రి కేసిఆర్ పరిశీలించిన విధానం చూస్తుంటే ఆయన ఇతర దేశాలకు పోయి పరిశీలించినట్లుగా ఉందని విమర్శించారు. ముఖ్యమంత్రి వస్తున్నారని తెలిసిన రైతులు తమ బాధలను సమస్యలను చెప్పుకునే అవకాశం వచ్చిందని ఆశపడ్డారని మూడంచల పోలీస్ వ్యవస్థ మధ్య నిర్బంధంతో వచ్చి అధికారులు స్థానిక ఎమ్మెల్యేతో ప్రిపేర్ చేయబడిన పంటలను సందర్శించి ప్రిపేర్డ్ రైతులతో మాట్లిడించిన విధానం రైతులను నిరాశపరిచిందని అన్నారు. రైతులకు పంట నష్టం శాస్త్రీయ పద్దతిలో లెక్కించి వందకు వంద శాతం నష్టపరిహారం చెల్లించాలని, తక్షణమే సమగ్ర పంట బీమా



పథకానిన అమలు చేయాలని, ఫసల్ బీమా యోజన పథకాన్ని వర్తింపచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని రేవూరి ప్రకాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ఒడ్డేపెల్లి నర్సింహారాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బాల్నె జగన్, మాజీ సర్పంచ్ రజిని భారతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

నల్లబెల్లి, మార్చి 24, ప్రభాతవార్త



ప్రతి విద్యార్థి కష్టపడి ఇష్టంగా చదువుకొని ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నందిగామ ప్రభుత్వ పాటశాల ప్రధానోపాధ్యాయుడు యాకుబ్‌రెడ్డి, రంగాపూర్ ప్రభుత్వ పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు రఘువీర్ పిలుపునిచ్చారు. మండలంలోని నందిగామ, రంగాపూర్ ప్రభుత్వ సెకండరీ పాఠశాలలోని 38మంది పేద విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లను గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణానికి చెందిన ట్రస్ట్ నిర్వాహకుడు గంగిశెట్టి జగదీశ్వర్ అందించిన ఈ సహకారాన్ని విద్యార్థులకు అందజేసి ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన తల్లి పేరుతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి పేద విద్యార్థులను అక్కున చేర్చుకొని ఆర్థిక చేయూతనందిస్తున్న జగదీశ్వర్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో చదవడంతో పాటు పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలని వారు సూచించారు. పేదరికం అనేది చదువుకు అడ్డురాదని చదువుకునేందుకు ప్రభుత్వం కల్పించిన ఎన్నో వసతులు ఉన్నాయని వాటిని సద్వినియోగ పర్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషన్, అనిల్, ఉమ, రమాదేవి, పర్వీన్, సునిత, శ్రీనివాస్, సుచరిత, సుకన్య, శ్రీనివాస్, రవి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

దుగ్గొండి, మార్చి 24, ప్రభాతవార్త



గ్రామాల అభివృద్ధికి అందరు కలిసి కట్టుగా పని చేసినప్పుడు అభివృద్ధి సాధ్యం అవుతుందని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య ఎంపిడీవో కృష్ణప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. 2021-2022వ సంవత్సరానికి మండలంలోని 34 గ్రామపంచాయతీ సర్పంచ్‌లకు, కార్యదర్శులకు మండల స్థాయి జాతీయ అవార్డులను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సర్పంచ్‌లకు పంచాయతీ కార్యదర్శులకు శాలువాలతో సర్టిఫికేట్ మెమోంటోలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి నిరంతరం పాటుపడాలన్నారు. గాంధీ కలలు కన్నా స్వరాజ్యం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌గౌడ్, సర్పంచ్ మోడెం విద్యాసాగర్, సునిత, ముదురకోల శారధకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు రమేష్, వైనాల రాజు, రాజేంద్రప్రసాద్, సంతోష్, దిలీప్, ఎస్‌కే.యాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## నన్ను ఆశీర్వదించిన ఆత్మీయుల రుణం తీర్చుకుంటా : ఎమ్మెల్యే పెద్ది



నర్సంపేట, మార్చి 24, ప్రభాతవార్త

తాను రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు తమ సొంత బిడ్డలాగా ఆత్మీయులైన మండల ప్రజలు ఆశీర్వదించారని వారందరి రుణం తీర్చుకుంటామని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రాంపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం రంగాపురం గ్రామ పరిధిలోని రాంపూర్, మేడపల్లి, నారక్కపేట, మూడువెక్కపల్లి, కొండాపూర్, గొల్లపల్లి, గుండ్లపహాడ్, గోవిందాపూర్, ఆసరవెల్లి,బజ్జుతండా గ్రామాల ముఖ్య కార్యకర్తలతో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ప్రారంభంలో తనకు మండల ప్రజలు రాజకీయాలకు అతీతంగా వెన్నంటి ఉండి తనను అన్ని విధాలుగా ప్రోత్సహించారని ఆయన గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన తరుణంలో మండల ప్రజలు అత్యధిక ఓట్ల మెజారిటీని ఇచ్చి ఆశీర్వదించడం జరిగిందని తద్వారానే శాసన సభ్యునిగా గెలవడం జరిగిందన్నారు. పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లకుంట్ల తారకరామారావు ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించబడుతున్నాయని అందులో భాగంగానే నియోజకవర్గంలోని నల్లబెల్లి మండలంలో నేడు నిర్వహించడం జరిగిందన్నారు. అభివృద్ధి ప్రధాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు రాజకీయాలకు అతీతంగా అందిస్తున్నప్పటికి ప్రతిపక్ష పార్టీలు కేసిఆర్‌పై వారి కుటుంబమే టార్గెట్‌గా రాజకీయంగా బదనాం చేయడానికి విలువలు లేని ఆరోపణలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. పార్టీ కార్యకర్తలు, ఇలాంటి విశ ప్రచారాలను గమణించి తోసిపుచ్చాలని ఆయన పిలుపునిచ్చారు. కేసిఆర్ కుటుంబం ఏనాడు తప్పు చేయలేదని కేవలం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసమే పనిచేస్తుందని ఆయన గుర్తు చేశారు. ప్రతిపక్ష పార్టీలు కావాలనే బురదజల్లుతున్నాయన్నారు. తాను ఒక్కసారి మాత్రమే ఎమ్మెల్యేగా ఉన్నాని గతంలో ఉన్న అభివృద్ధిని, ప్రస్తుతం ఉన్న అభివృద్ధిని ప్రజలు దయచేసి బేరీజు చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామాల్లో మౌళిక వసతులు పెంపొందించుకోవడం కోసం అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యంగా మండలంలోని రంగాయ చెరువు ప్రాజెక్టు ద్వారా ప్రజలకు సాగునీరు సమృద్ధిగా ఉండేవిధంగా కృషి చేస్తున్నామన్నారు. ప్రతి గ్రామం, తండాల అవసరాలను మౌళిక వసతులను తాను పూర్తిగా అవగతం చేసుకున్నానన్నారు. వాటికి తగినంత అభివృద్ధి నిధులను సమకూర్చడం తన బాధ్యతని పేర్కొన్నారు. ఇలా ఎన్నో అభివృద్ధి పనులను చేశామని గతంలో ఉన్న పల్లెల తీరు, నేడు ఉన్న తీరు ఎంత తేడాగా ఉందో మండల ప్రజలు గమణిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఊడ్గుల సునీత ప్రవీణ్‌గౌడ్, వైస్ఎంపిపి గంద్యె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, పార్టీ మండల కన్వీనర్ ప్రవీణ్‌గౌడ్, మాజీ ఎంపిపి బానోతు సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, పార్టీ క్లస్టర్ ఇంచార్జిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

ఖానాపురం, మార్చి 24, ప్రభాతవార్త

మండలంలోని నాజీతండ శివారులో గల అటవీప్రాంతంలో గుడుంబా దాడులు నిర్వహించగా ఐదు లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని అటవీ ప్రాంతంలోని గుడుంబా స్థావరాలలో గల ఈస్ట్ చెక్కెరతో తయారు చేసిన 900 లీటర్ల పానకంను ధ్వంసం చేశారు. ఇట్టి దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ రాజేశ్వరి, హెడ్‌కానిస్టేబుల్ సదానందం, జగదీష్, సంతోష్, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



## జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

**ములుగు, మార్చి 24, ప్రభాతవార్త :**

క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం కార్యక్రమం ఎంపీడీఓ కార్యాలయంలో క్షయ వ్యాధి నిర్మూలన కు సంబంధించిన చిత్రాల ప్రదర్శనను డిఎంఅండ్‌హెచ్ఓ డా. అప్పయ్య ఆధ్వర్యంలో కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలనకు వైద్యశాఖ కృషి ఒక్కటే సరిపోదని, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సంయుక్తంగా పాటుపడినప్పుడే క్షయ వ్యాధి రహిత గ్రామాలుగా చూడగల్గుతారని తెలిపారు. గ్రామాలలో ప్రచార కార్యక్రమాలు పెట్టి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలోని ప్రతి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రజలు కూడా క్షయ వ్యాధి పరీక్షలలో జాప్యం తగదని రెండు వారాలపాటు తడి పొడి దగ్గుతో ఉన్నవారు మొహమాట పడకుండా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. రోజువారీ మందులతో క్షయ వ్యాధి నివారణ మరింత సులభం అవుతుందని, తెమడ పరీక్ష ద్వారా వ్యాధి సోకిందో లేదో నిర్ధారించుకోవచ్చునని, టిబి నిర్ధారణ జరిగితే చికిత్స పూర్తయినంతవరకు 500 రూపాయలు పోషణ లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. 2025 నాటికి టిబిని అంతం చేయడానికి భారతదేశం కట్టుబడి ఉందని ఈ లక్ష్యాన్ని సాధించడానికి తెలంగాణ రాష్ట్రం కూడా కట్టుబడి ఉందని పేర్కొన్నారు. క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన సిబ్బందికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్య మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం. రాత్రిపూట చెమటలు పట్టడం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, మొదలగు లక్షణాలున్నవారు వెంటనే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి తెమడ పరీక్ష చేయించుకొని మందులు వాడాలని తద్వారా జబ్బు నయమవుతుందని తెలిపారు. క్షయ వ్యాధి ఎవరికైనా రావచ్చునని పురుషులు, మహిళలు, పిల్లలు, ధనక మరియు పేదవారు క్షయ వ్యాధి గాలి తుంపర్ల ద్వారా వస్తుందని దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, మాట్లాడినప్పుడు అడ్డుపెట్టుకోవాలని ఆయన సూచించారు. మందులు క్రమం తప్పకుండా వాడాలని, వ్యాధి లక్షణాలు తగ్గినప్పటికీ, మందులు మధ్యలో ఆపరాదని వైద్యుని సలహా మేరకు పూర్తి కాలం వాడాలని తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ డా. రవీందర్ మాట్లాడుతూ పుట్టిన ప్రతి పిల్లలకు తప్పనిసరిగా బీసీజి సూది మందు ఇప్పించాలని అన్నారు. కాగా ఏరియా ఆసుపత్రి నుండి ములుగు బస్టాండ్ వరకు ర్యాలీ తీశారు. ఈ ర్యాలిని జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి జెండా ఊపి ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో ప్రోగ్రాం ఆఫీసర్ డా. రవీందర్ టిబి వ్యాధి గురించి అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్య క్రమంలో డెమా తిరుపతయ్య, క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం సిబ్బంది డిపిపిఎం సమ్మయ్య, సూపర్‌వైజర్ సిబ్బంది సిహెచ్ఓ దుర్గారావు, సంపత్ రావు, హెచ్.ఇ సంపత్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




# టీఎస్‌పీఎస్సీ లీకేజీలో ప్రభుత్వం పెద్దల పాత్ర

**మంగపేట మార్చి24, ప్రభాతవార్త**



తెలంగాణాలో లీకేజీలు, అవినీతి ప్రభుత్వం రాజ్యమేలుతుందని అందిన కాడికి దోచుకుంటూ పరిపాలన సాగిస్తున్నారని ఈఅవినీతి ప్రభుత్వాని వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని మంగపేట బిజెపి జిల్లా అధ్యక్షులు లోడె శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మంగపేట మండల కేంద్రంలో ఒక సమావేశంలో మాట్లాడారు.మంగపేట మండలంలోని బిజెపి రాష్ట్ర, జిల్లా మండల నాయకులకు యూత్ అధ్యక్షులకు పార్టీ కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు అందరికీ గత కొన్ని సంవత్సరాలుగా శ్రమిస్తున్న అర్హులైన నిరుద్యోగుల భవిష్యత్‌ను టిఎస్‌పిఎస్సీ ప్రశ్న పత్రాల లీకేజీతో కాలరాసిందని ఇది నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందని విమర్శించారు. బిఆర్ఎస్ అవినీతి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ఆధ్వర్యంలో రాజధాని హైదరాబాద్ కేంద్రంలో ఇందిరా పార్క్ వేదికగా నేడు శనివారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు తెలంగాణా నినాదంలో ఒక్కటైన మానౌకరీలు మాకు కావాలే అనే నినాదంతో నిరుద్యోగ నిరసన దీక్ష జరుగుతుందని ఈదీక్ష ద్వారా బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూసి లక్షలు ఖర్చు చేసి కోచింగ్ తీసుకుని కుటుంబాలకు దూరమైన రాత్రి పగలు కష్టపడి చదివి గ్రూప్ పరీక్షలు రాస్తే డబ్బులకు అధికారం కోసం ఆశపడి పేపర్లు లీకేజీ చేస్తే పరీక్షలు రాసిన అభ్యర్థుల భవిష్యత్ ఏమి కావాలని ప్రశ్నిస్తూ తెలంగాణా విద్యార్థుల కోసం తెలంగాణా కోసం బిజెపి పోరాటం చేస్తుందని నష్ట పోతున్న అభ్యర్థులకు రూపాయలు 1లక్ష చెల్లించాలని, ఎటాంటి రుసుము లేకుండా పరీక్షలు రాసే అవకాశం కల్పించాలని క్యాబినెట్‌నుండి కేటీఆర్‌ను వెంటనే భర్తరఫ్ చేయాలని పేపర్ లీకేజీపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని బిజెపి డిమాండ్ చేస్తూ నిరసన నిరాహార దీక్ష చేపడుతుందని కావున ఈకార్యక్రమానికి మండల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని లోడె శ్రీనివాస్‌గౌడ్ కోరారు.

# తీన్మార్ మల్లన్నను వెంటనే విడుదల చేయాలి



**ములుగు, మార్చి 24, ప్రభాతవార్త :**

ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని, వెంటనే అతడిని విడుదల చేయాలని తీన్మార్ మల్లన్న 7200 టీం రాష్ట్ర కమిటీ సభ్యులు అప్పనూరి కిషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్యం క్యూ న్యూస్ వేదికగా మార్నింగ్ న్యూస్ విత్ మల్లన్న కార్యక్రమంతో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలను జాగృతం చేస్తున్న మల్లన్న గొంతు నొక్కేందుకే అక్రమ అరెస్టులని ఆయన తెలిపారు. మంత్రి కేటీఆర్ సారథ్యంలో మంత్రి మల్లారెడ్డికి సంబంధించిన వ్యక్తులు మూకుమ్మడిగా వచ్చి క్యూ న్యూస్ ఆఫీస్ పై దాడి చేసి సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేసి ఆఫీస్‌లో ఉన్న కంప్యూటర్లను ధ్వంసం చేసి వీరంగం సృష్టించారని ఆయన పేర్కొన్నారు. క్యూ న్యూస్ ఆఫీస్‌పై దాడి విషయంపై మేడిపల్లి పోలీస్ స్టేషన్ వెళ్లి ఫిర్యాదు చేస్తే పోలీసులు పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. క్యూ న్యూస్ ఆఫీస్‌కు వచ్చి ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా తీన్మార్ మల్లన్నను అందులో ఉన్న సిబ్బంది అరెస్టు చేసి ఎక్కడికి తీసుకు వెళ్తున్నారో ఎవరికి తెలియకుండా కిడ్నాపర్ల లా వ్యవహరించడం ప్రజాస్వామ్య వ్యవస్థకే మచ్చలాగా చెప్పవచ్చునని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని చూస్తే ఎమ్మెల్సీ కవిత లిక్కర్ స్కాం, పోటీ పరీక్షల లీకేజీ, వడగండ్ల వానలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిది సంవత్సరాల పాలనలో నియంత, రాచరిక, కుటుంబ పాలన కొనసాగుతుందని కిషన్ విమర్శించారు.

# నేషనల్ పంచాయితీ అవార్డులు

**మంగపేట మార్చి24, ప్రభాతవార్త**



మంగపేట మండలంలోని నేషనల్ పంచాయితీ అవార్డ్ గెలుపొందిన గ్రామ పంచాయితీలకు బహుమతులను ప్రదానోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం మంగపేట మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి తుల రవి అధ్య క్షతన నిర్వహించడం జరిగింది. నేషనల్ పంచాయితీ అవార్డులను 9రకాల పనులపై ప్రతిభ కనబర్చిన గ్రామ పంచాయితీ కార్యదర్శులకు, అదే విధంగా ప్రత్యేకాధికారులను ఎంపిక చేసి ప్రతిభ కనబర్చిన వారిని ఎంపిక చేసి వారికి మొదటి బహుమతి, ద్వితీయ, తృతీయ బహుమతులను మొత్తం 27మందికి అందించడం జరిగింది. ఈకార్యక్ర మంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కర్నాటి శ్రీధర్, మండల పంచాయితీ అధికారి పి.శ్రీనివాస్, మండలంలోని అన్ని గ్రామ కార్య దర్శులు, గ్రామ పంచాయితీ ప్రత్యేకాధికారులు, పీఏసీఎస్ చైర్మెన్ తోట రమేష్, డైరెక్టర్లు కాడబోయిన నరేందర్, నర్రా శ్రీధర్ పాల్గొన్నారు.

# జాతీయ పంచాయతీ అవార్డులు ప్రధానం

**కన్నాయిగూడెం, ప్రభాతవార్త :**



మండలంలోని జాతీయ పంచాయతీ అవార్డులను ఎంపీపీ జనగం సమ్మక్క ఎంపీడీవో ఫణిచంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామపంచాయతీలో పలు రకాల అంశాలపై గ్రామపంచాయతీలో ఉత్తమంగా సేవలు అందించినందుకు గాను జాతీయ గ్రామపంచాయతీ అవార్డులను ప్రధానం చేశారు. ఈ అవార్డులు అందుకున్న వారిలో అన్ని గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్, మండల ప్రత్యేక అధికారి వెంకయ్య, తహసిల్దార్ బైరి వీరస్వామి, ఎంపీటీసీ ఆలయం నర్సక్క, ఎంపీవో రామకృష్ణ, అన్ని గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్సార్‌టిపి



**ములుగు, మార్చి 24, ప్రభాతవార్త :**

ములుగు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కుమార్‌ను వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ యువజన విభాగం ములుగు జిల్లా అధ్యక్షులు అన్న తిరుపతి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షులు కొండబోయిన దిలీప్, వెంకటాపూర్ మండల అధ్యక్షులు బల్ల తిరుపతి, యూత్ అధ్యక్షులు చేను నరేష్, సీనియర్ నాయకులు పావురాల బిక్షపతి, గణేష్, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# న్యూట్రిషన్ కిట్స్‌తో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది

## స్పెషలాఫీసర్ పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మి

**వెంకటాపూర్, మార్చి 24, ప్రభాతవార్త :** ఆయుర్వేద న్యూట్రిషన్ కిట్స్‌తో కిశోర బాలికలకు జ్ఞాపక శక్తితో పాటు రోగ నిరోధక శక్తి అమితంగా పెరుగుతుందని మండల స్పెషలాఫీసర్ పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని జవహర్ నగర్ కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో 10 వ తరగతి విద్యార్థినులకు ఆయుర్వేద న్యూట్రిషన్ కిట్లను స్థానిక సర్పంచ్ శనిగరపు రమ రమేష్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్యతో కలిసి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్పెషలాఫీసర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయుష్ హెల్త్ న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ కార్యక్రమం పేద విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం ఆయుష్ జిల్లా ఇంచార్జ్ డా. సారంగపాణి ఆయుర్వేదం వైద్యం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డా. మహబూబ్ పాషా,

# ముస్లింల సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట

**వెంకటాపూర్, మార్చి 24, ప్రభాతవార్త :**

రంజాన్ మాసం సందర్భంగా నిష్టతో పాటించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలు శాంతి సామరస్యానికి ప్రతీకలు కావాలని బిఆర్ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తరచూ చెప్పే తెలంగాణకే తలమాణికమైన గంగా, జమున, తెహజీబ్ మరింతగా ఫరిఢవిల్లాలని ఆయన ఆకాంక్షించారు. రంజాన్ మాసం ను పురస్కరించుకొని ఆయన ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ వచ్చాక హిందూ, ముస్లిం, క్రిష్టియన్‌ల పండుగలను ప్రభుత్వం నిర్వహించి వారి ఆత్మగౌరవం కాపాడుతుందని ఆయన పేర్కొన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం 2008 నుండి 2014 వరకు 812 కోట్లు ఖర్చు చేస్తే కేసీఆర్ పాలనలో గడిచిన ఎనిమిదేళ్ల పాలనలో వేలాది కోట్ల రూపాయలు ముస్లిం సంక్షేమానికి ఖర్చు చేసిందని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రంజాన్ వేడుకలు అధికారికంగా నిర్వహిస్తూ ప్రతి ఏటా రాష్ట్రంలో దాదాపు 5 లక్షల మంది ముస్లింలకు రంజాన్ కానుకలను పంపిణీ చేస్తున్నట్లు ఆయన అన్నారు. రాష్ట్రంలో మజీదుల్లో ప్రార్థనలు చేసే పదివేల మంది ఇమాములకు ప్రతినెల 5 వేలు గౌరవ భృతి అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఏర్పాటు చేసి నిర్వహణకు రూ. 40 కోట్లు కేటాయించినట్లు రమణారెడ్డి వివరించారు.

# పాఠశాలలను సందర్శించిన జడ్పీసీఈవో

**ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త :**

చిన్నబోయినపల్లి ఉన్నత పాఠశాల, ఆకులవారి ఘణపూర్ ప్రాథమిక పాఠశాల, జడ్పీ ఉన్నత పాఠశాలలను, జిల్లా పరిషత్ సీఈవో ప్రసూన రాణి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా మన ఊరు – మన బడి పనుల పురోగతిని పరిశీలించారు. పాఠశాల సుందరీకరణకి సంబంధించిన పనులను పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.విద్యార్థులతో మాట్లాడుతూ .. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు కష్టపడి 10/10 జీపీఏ సాధించాలని, అలాగే పరీక్షలు ఎలా సమర్థవంతంగా ఎదుర్కోవాలని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యాధికారి ఆనంతుల సరేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వాడీవేడిగా మండల సర్వసభ్య సమావేశం

**రఘునాథపల్లి, మార్చి24 ప్రభాతవార్త :** ప్రతి మూడు నెలలకొకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశం వాడివేడీగా జరిగింది. శుక్రవారం రఘునాథపల్లి మండలకేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశంకు జడ్పీటీసీ బొల్లం అజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా పలుగ్రామాల సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడునెలలుగా వేతనాలు చెల్లించలేని దుస్థితి నెలకొందన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంటే కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదు కానీ నెలనెలా కరెంటు బిల్లులు కట్టించడంపై ఎంపీవో వెంకటేశ్వర్లుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. గ్రామాలలో అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నందున ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నామని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామాలలో తాగునీటి బోరు మోటారు బిల్లులతోపాటు విద్యుత్ దీపాల బిల్లులను తమకు తెలియకుండానే డిజిటల్ పద్ధతిన గ్రామపంచాయతీ ఖాతాల నుంచి విద్యుత్‌శాఖ అధికారులు తీసుకుంటు సర్పంచ్‌లను కించపర్చడం ఎంతవరకు సమంజసమని అన్నారు. గ్రామాలలో సీసీరోడ్ల నిర్మాణం అనంతరం సైడ్‌బర్మ్‌లకు గృహనిర్మాణాలు చేపట్టే బరంతికోసం మట్టి తరలిస్తున్నా రెవెన్యూ, పోలీసు అధికారులు మట్టి తరలింపు అడ్డుకోవడం మానుకోవాలని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అధికారులను కోరారు. వ్యవసాయ భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డులు సరిచేసుకోవడంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బానాజీపేట నిడిగొండ, మాదారం, దాసన్నగూడెం గ్రామాల మధ్య ఉన్న కల్వర్టులో గతంలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతినడంతో

## జీపీకార్మికుల బిల్లులు చెల్లించరు..

## కరెంటు బిల్లులు కొట్టిస్తారా

## ఎంపీవోపై ఆగ్రహం వ్యక్తంచేసిన సర్పంచ్‌లు

గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కల్వర్టు మరమ్మతుల పనులు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. అదేవిధంగా మండల ప్రాథమిక వైద్యసిబ్బంది వైద్యం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, వారిపై అసహనం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా జడ్పీటీసీ, ఎంపీటీసీలు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికోసం ప్రతీ ఒక్కరు నిర్లక్ష్యం వహించకుండా పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో హాషీం, తహసీల్దార్ అన్వర్, ఎంపీవో వెంకటేశ్వర్లు, వైద్యాధికారి కమలహాసన్, ఏట శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఎం సారయ్య, పశువైద్యాధికారి డాక్టర్ అశోక్‌రెడ్డి, రమ్య, వివిధ శాఖల అధికారులు, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.





# కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

### జిల్లా అధనపు కలెక్టర్ అభిలాషఅభినవ్



**కురవి, మార్చి24, ప్రభాతవార్త**

జాతీయ ఉపాధిహామి పథకంలో భాగంగా పనులకు వచ్చిన కూలీలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ అబిలాషఅభినవ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొత్తూరు(సి) గ్రామాన్ని సందర్శించి నర్సరీలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని మొక్కలను కాపాడాలన్నారు. పనులకు వచ్చిన కూలీలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. లేబర్‌బడ్జెట్ పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సరస్వతి, ఎంపివో రఘుపతిరెడ్డి, ఎపీవో ఎడ్ల ఏకాంబరం, ఈసీ కైలా, స్వచ్ఛభారత్‌మిషన్ జిల్లా కోర్డినేటర్ రవికుమార్, వివిధ గ్రామాల ఫీల్డ్‌అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# మంత్రి ఎర్రబెల్లిని కలిసిన మండల నాయకులు



**రాయపర్తి, మార్చి 24, ప్రభాతవార్త**

మండలంలోని తిర్మలాయిపల్లి, మైలారం, గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు హన్మకొండ ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ అభివృద్ధిపై చర్చించి అభివృద్ధిపై నిధులు అడుగగా మంత్రి వెంటనే స్పందించారు. అదేవిధంగా మైలారం వడ్డెర సామాజిక వర్గానికి చెందిన నాయకులు వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ కావాలని కోరగా మంత్రి ఎర్రబెల్లి స్పందించి మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, స్థానిక సర్పంచ్ గజవెల్లి అనంతప్రసాద్, లేతాకుల సుమతియాదవ్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు దొకుడు దేవేందర్, ఎలమంచి శ్రీనివాస్‌రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ దొందరబోయిన యాదగిరి, మాజీ సర్పంచ్ వశపాక కుమారస్వామి, గ్రామ ఆర్‌బిఎస్ అధ్యక్షుడు గుడి మైబురెడ్డి, గ్రామ రైతుబందు అధ్యక్షుడు లేతాకుల మాధవరెడ్డి, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గూడెల్లి వెంకన్న, వడ్డెర కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను తనికీ చేసిన బాలల కమీషనర్



**ఎల్కతుర్తి ప్రబాతవార్త మార్చి 24:**

మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్లను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల కమీషనర్ ఎన్.అనుమాండ్ల భాగ్యలక్ష్మి అకస్మిక తనికీలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు ఫౌస్టికాహారంతో పాటు పప్పు దినుసులు అందించాలని సెంటర్‌కు వచ్చే పిల్లలకు గుడ్లు వేడి వేడి అన్నం ఏర్పాటు చేయాలని సూచించారు. పిల్లల తల్లిదండ్రులు గర్భినిలు బాలింతలు ఫౌస్టికాహారం తీసుకోవాలని వ్యక్తిగత శభ్రత పాటించాలని అప్పుడే తల్లి పిల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అక్షయ పాత్ర, దోడ్డు అన్నం విషయంలో తల్లిదండ్రులు గర్భినిలు బాలింతలు అడిగిన ప్రశ్నలకు దొడ్డు అన్నం తినడం వలన అన్నం అరగదని సన్న బియ్యం అన్నం అన్నిరకాలుగా మంచిదని వారు జవాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలర్ తండ అశోక్, చైల్డ్ వెల్ఫేర్ అధికారి సునీత, సిడిపివో పి.స్వరూప, సూపర్ వైజర్ పద్మ, అంగన్వాడి టీచర్లు శ్యామల, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

# కెవికె ఆధ్వర్యంలో పశువైధ్యుల శిక్షణ శిభిరం

### ప్రదాన శాస్త్ర వేత్త డాక్టర్ రాజన్న

**మామునూర్ ప్రభాతవార్త మార్చి 24:**

కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్ పివి.నర్సింహరావు పశు వైద్య విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో జాతీయ మాంస పరిశోధన సంస్ద వారి సౌజన్యంతో పాడి పశులపై ఒక్క రోజు శిక్షనా శిభిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా.పురుషొత్తం అషోసియేట్ ఢీన్ పశు వైధ్యశాల ప్రదాన శాస్త్రవేత్త డా.రాజన్న ముఖ్య అతిదులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ పశు వైధ్యులందరూ పశువులలో వచ్చే వ్యాధుల నిర్ధారణ వ్యాధుల గుర్తింపుకై నూతన పద్ధతులను ఎంచుకోవాలని సూచించారు. వ్యాధులను ముందస్తుగా గుర్తించి రోగాల భారిన పడకుండా తగు జాగ్రత్తలు వాటి యొక్క అవశ్యకతను వివరించారు. పశువులలో రోగ నివారణ చర్యలు డిష్ ఇన్ఫెక్షన్ క్వారంటైన్ ఐసోలేషన్ పద్ధతులను వివిరించారు. ఈ కార్యక్రమంలో డా.రమ్య, డా.వెంకట్రామిరెడ్డి, డా.శశాంక్, డా.సాయికిరణ్, డా.సౌమ్య, డా.అరుణ. డా.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమంలో కార్పోరేటర్



**మామునూర్ ప్రభాతవార్త మార్చి 24:**

గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ పరిదిలోని తిమ్మాపురం స్కూల్లో కంటి వెలుగు కార్యక్రమం స్థానిక కార్పోరేటర్ ఈదురు అరుణ విక్టర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి వ్యక్తి ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని పార్టీలకు అతీతంగా కంటి పరీక్షలు చేయించు కోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుంటి వెలుగు కార్యక్రమాన్ని అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి రీడింగ్ గ్లాసులు రెటినాకు సంబందించిన పరీక్షలు నిర్వహిస్తారని ఇప్పటికి మండల కేంద్రం గ్రామాల్లో కంటి వెలుగు పరీక అవసరమైన వారికి ప్రెస్‌కృప్షన్ గ్లాసులు అందించామని అన్నారు. ప్రజల్లోని రుగ్మతలను కంటి సమస్యల నుండి కాపాడుకోడానికి కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అక్కలపల్లి స్పందన్ గౌడ్, మాజీ సర్పంచ్ పోశాల సదానందం, రాముల, కుమార్ స్వామి, సూరయ్య, జీవనంత రెడ్డి, కంటివెలుగు వైధ్యులు ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్‌లో ఉన్న టాయిలెట్లను వెంటనే ప్రారంభించాలి

### బిజెవైఎం మండల కార్యదర్శి వెంకటరమణ

**ఎల్కతుర్తి ప్రభాతవార్త మార్చి 24:**

మండల కేంద్రంలోని బస్టాండ్‌లో నిర్మించిన ప్రయాణికుల అవసరార్థంకోసం ప్రభుత్వం పది లక్షల నిధులతో నిర్మించిని టాయిలెట్లను బాత్రూంలను వెంటనే ప్రారంభించాలని బిజెవైఎం మండల కార్యదర్శి వెంకటరమణ డిమాండ్ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు సంత్సరాల క్రితం అప్పటి ఎంపి బోయినపల్లి వినోధ్ కుమార్ నిధులతో ఆయన ఆద్వర్యంలో టాయిలెట్లకు శంకు స్థాపన చేశారని అన్నారు. పూర్తి అయ్యి ఇప్పటికి మూడు సంవత్సరాలకు దగ్గర అవుతున్న ఆర్టీసి అధికారుల నిర్లక్ష్యంతో ప్రారంభానికి నోచుకోక మూలన పడ్డాయని అన్నారు. టాయిలెట్లకోసం భాదపడుతున్న మహిళలు వృధ్దులు, వికలాంగులను గౌరవించి వెంటనే టాయిలెట్లను ప్రారంభించాలని లేకుంటే ప్రజల మద్దతుతో ప్రజా సమక్షంలో ప్రారంభించాల్సి వస్తుందని హెచ్చరించారు.

# జిల్లా అపోసియేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ దినోత్సవ వేడుకలు

### స్థానిక కార్పోరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు

**హసన్‌పర్తి ప్రభాతవార్త మార్చి 24:**

కబడ్డీ దినోత్సవం సంధర్భంగా జిల్లా కబడ్డీ అపోసియేషన్ అద్యక్షులు ఆకుల సారంగపాణి, జిల్లా కబడ్డీ జనరల్ సెక్రెటరి గడ్డం రమేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు స్థానిక కార్పోరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు, రైతు బంధు సమితి జిల్లా సభ్యులు విక్టరీ బాబు ముఖ్య అతిదిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూ కబడ్డీ అనేది ఒక స్వర్సాగత జట్టు ఆటని, జట్లుకు ఏడుగురు ఆటగాల్లు ఉంటారిని తెలిపారు. జట్టు లక్ష్యం రైడర్‌గా పిలవబడే స్వర్ది కోర్టులోని ప్రత్యర్థి జట్టు బాగంలోకి కబడ్డీ కబడ్డీ అని శ్వాస తీసుకోకుండా పలుకుతూ అవతలి జట్టుబాగంలోకి వెల్లిన వీలైనంత ఎక్కువ మందిని తాకడంతో వారకి చిక్కకుండా తప్పించుకుని రావడంతో కొన్ని పాయంట్లు వచ్చినట్లుగా ఆటలోని విదానం. నిర్ణీత సమయంలో ఎవరు ఎక్కువ పాయింట్లను సాధిస్తే వారు గెలిచినట్టుగా న్యాయ నిర్ణేతలు నిర్ణయిస్తారు. ఆట ఏదైనా గెలుపు ఓటములు సహజమేనని ఆటలను మానసిక ఉల్లాసంగా ఆరోగ్య ప్రదాయంగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ జోనల్ చైర్మన్ అటికం రవిందర్, ఎర్రగట్టు గుట్ట ఆలయ చైర్మన్ చింతల లక్ష్మణ్, డివిజన్ ఉఫాధ్యాక్షులు రాయకంటి సుధాకర్, వంగాల చిన్న రాజయ్య, గోవర్ధన్, వెంకటస్వామి, బూర సురేందర్, యాకయ్య, త్యాగరాజ్, నమిండ్ల రవిందర్, నమిండ్ల అరుణ్, భరత్, శ్రీధర్, సురేశ్, నాయకపు శ్రీను, నాతి సమ్మయ్య, రామకృష్ణ, రవి, ప్రభాకర్, రమేశ్, భాస్కర్, రఘు, భగత్ తదతరులు పాల్గొన్నారు.




## ఆదాయ పన్ను చెల్లింపులపై అవగాహన కార్యక్రమం

### -నగర మేయర్ గుండు సుధారాణి

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
ఆధాయ పన్ను చెల్లింపులపై అవగాహన అవసరం అని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ మహానగరం 28వ డివిజన్‌లోని సాయినగర్ కార్యాలయంలో ఐసిఏఐ వారి సీఏ యొక్క ఎస్ఐఆర్‌సి వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదాయపు పన్ను నోటీసులు, టీడీఎస్ చెల్లింపులపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమానికి నగర మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వ్యాపారులు ఉద్యోగులకు అవగాహన కల్పించడానికి ఒక చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఆదాయ పన్ను చెల్లింపులపై కుటుంబ సభ్యులు కూడా అవగాహన కలిగి ఉండాలని కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి విస్తృత పరచాల్సిన అవసరం ఉందని రిటైర్డ్ ఇన్‌కమ్ ట్యాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమీషనర్ ఓంకారేశ్వర్‌ను ఆహ్వానించి వారి సలహాలు, సూచనలు తీసుకోవడం గొప్ప ఆలోచన అని అన్ని వర్గాలు, వృత్తుల వారికి సీఏల సేవలు అత్యంత ఆవశ్యకం అని సర్వీస్ ఓరియెంటెడ్‌గా సీఏలు వారి సేవలు అందించాలని వరంగల్‌లో బ్రాంచి ఏర్పాటు చేయడం హర్షణీయమని తెలిపారు. ఉత్తమ అకౌంటెట్లను తయారు చేయడానికి విద్యార్థులు, గుమస్తాలకు శిక్షణ అందజేయడం వల్ల వారి వృత్తి నైపుణ్యాలు పెంపొందించబడుతాయని, ప్రభుత్వ ప్రైవేటు రంగాల నుండి పొందే లోన్స్ ఇందుకు చెల్లించే జీఎస్టీ వంటి పన్నులు చెల్లించడం జరుగుతుందని దీనిపట్ల అవగాహన లేదని ఇలాంటి అంశాలపై అవగాహన కల్పించాలని కార్పొరేషన్ తరుపున స్టేక్ హోల్డర్స్‌తో ఇలాంటి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మేయర్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం వ్యాపారులు, ఉద్యోగులు లేవనెత్తిన పలు సందేహాలకు రిటైర్డ్ ఇన్‌కమ్ ట్యాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమీషనర్ నివృతి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన, అరవింద గరికపటి, వేదప్రకాష్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ గోపిచంద్, వరంగల్ బ్రాంచి చైర్మన్ రాయబారపు హరికృష్ణ, వైస్ చైర్మన్ బగవాన్ దాస్, ముందడ, వరంగల్ సికాస చైర్మన్ మాదారపు సుజిత్, కోశాధికారి మన్నెం రామకృష్ణ, ఫాస్ట్ చైర్మన్ ప్రదీప్‌చందర్, కార్యదర్శి సత్యనారాయణ, పూజారి తదితరులు పాల్గొన్నారు.





## పవిత్ర రంజాన్ మాసం ప్రారంభ శుభాకాంక్షలు

### డిప్యూటి మేయర్ రిజ్వాన షమీం మసూద్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**



ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ మాసం శుక్రవారం నుండి ప్రారంభం సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులకు డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీం మసూద్ రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ ముస్లిం మైనార్టీల జీవితాల్లో సుఖసంతోసాలు తేవాలని రాష్ట్రానికి ప్రత్యేకమైన గంగ జమున తేహాజీబ్ మరింతగ పరిగఢవిల్లాలన్నారు. దైవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం విల్లివిరియాలని ఆకాంక్షించారు. శుక్రవారం నుంచి నెల రోజుల పాటు ముస్లిం సోదరులు భక్తి శ్రద్దలతో కఠోర దీక్షతో ఉపవాసాలు ఉంటారని, తెల్లవారుజామున నుండి సాయంత్రం వరకు ఉపవాసం ఉండి ఇఫ్తార్‌తో ఉపవాస దీక్ష ముగుస్తుందన్నారు. ఉవాసం ఆచరిస్తున్న వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు ప్రభుత్వం సాయంత్రం నమాజ్ ఆచరించుకోవడానికి వెసులుబాటు కల్పించిందని గుర్తు చేశారు. పరమ పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిన ఈ మాసంలో ప్రపంచంలోని ముస్లింలందరూ ఉపవాస దీక్షలో ఉంటారని వారు పేర్కొన్నారు. ఈ మాసంలో భక్తిప్రవుత్తులు, ఏకాగ్రత, ఈ మాసం అంతా క్రమశిక్షణతో ఉపవాస దీక్షలు కొనసాగిస్తారని తెలిపారు. తెంగాణ రాష్ట్రం మత సామరస్యానికి పెట్టింది పేరుగా ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని కుల మతాలను, ధర్మాలను సమ దృష్టితో చూస్తున్నారని కేసీఆర్ పాలనలో రంజాన్ పండుగను రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం ఎంతో సంతోషకరమని ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లింలకు పెద్దపీట వేస్తూనే వారిని కోసం అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను చేపడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మసీదులు, ఈద్గాల అభివృద్ధికి, వాటి మరమ్మత్తులకు నిధులను మంజూరు చేయడంతో పాటు పేద ముస్లింలకు దుస్తూల పంపిణితో పాటు ఇఫ్తార్ విందులు కూడా ఏర్పాటు చేయడం హర్షణీయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## పోచమ్మ, పెద్దమ తల్లుల ఆలయాల మరమ్మత్తులకు వ్యక్తిగత ఆర్థికసాయం

### లక్ష్మమ్మ ఆకాంక్షను నెరవేర్చిన మనసున్న ఎమ్మెల్యే

### ఇచ్చిన మాట నిలుపుకున్న నన్నపునేని నరేందర్



**ప్రభాతవార్త-పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం 12వ డివిజన్‌లో గతంలో పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన నిమిత్తం దేశాయిపేటకు వెళ్లిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను మనుగొండ లక్ష్మమ్మ అనే అవ్వ డివిజన్‌లో ఉన్న పోచమ్మ, పెద్దమ్మ తల్లులు కొలువై ఉన్న దేవాలయం మరమ్మత్తుల గురించి ఎమ్మెల్యేను ఆర్థిక సహాయాన్ని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నరేందర్ ఆ అవ్వకు నాడు మాట ఇచ్చిన ప్రకారం శుక్రవారం శివాజీనగర్‌లోని తన క్యాంపు కార్యాలయానికి ఆ అవ్వను పిలిపించి 50వేల రూపాయలను తన వ్యక్తిగతంగా గుడి నిర్మాణ పనులకు సహాయాన్ని అందించి తన బాధ్యతను, మంచి మనసున్న నాయకుడిగా తాను ఇచ్చిన మాటను నిలుపుకున్నారు. అనంతరం అజాంజహి మిల్స్ పూర్వ ఉద్యోగులు ఇప్ప ఆదినారాయణ వారి బృందం శుక్రవారం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వారికి ఎమ్మెల్యే నరేందర్ చొరవతో రాష్ట్ర ప్రభుత్వం మా సిటిలో 318 మందికి ఇండ్ల స్థలాలను కేటాయిస్తామని నిర్ణయం తీసుకోవడం దానికి కృషి చేసిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారికి కేటాయించిన ఇండ్ల స్థలాలను త్వరగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసి అందించవల్సిందిగా ఎమ్మెల్యే నరేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి అతి త్వరలో రిజిస్ట్రేషన్ సబందించిన ప్రక్రియ పూర్తి చేసి పట్టాలు అందిస్తానని హామి ఇచ్చారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే చల్లా



**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామంలో 7 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న హైలెవల్ బ్రిడ్జి పనులను శుక్రవారం స్తానిక ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి ప్రారంభించారు.కంఠాత్మకూర్ గ్రామ చిరకాల కోరిక నెరవేర్చిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు, అధికారులు, సొసైటి, మార్కెట్, రైతుబందు చైర్మన్‌లు మరియు కమిటి సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలి

### కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ వరంగల్ మహానగరంలోని 22వ డివిజన్ పోచమ్మమైధాన్ కమిటీ హాల్‌లో గృహ అలంకరణ వస్తువుల తయారీపై శిక్షణ కార్యక్రమాన్ని సామాజిక విజ్ఞానం కళాశాల ప్రొఫేసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ ఆధ్వర్యంలో ఎస్సీ సబ్‌ప్లాన్ 2022-23 క్రింద 50 మహిళలకు గృహ అలంకరణ వస్తువులు తయారుపై శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, కోఆర్డినేటర్ డాక్టర్ ఈషిరీన్, హిమబిందు, రిసోర్స్ పర్సన్స్ డా.ఎం. మిల్కపాల్, విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ శిక్షణా తరగతులు ఈ నెల 24 నుండి 25 వరకు రెండు రోజులు పాటు జరుగుతాయని శిక్షణ కార్యక్రమం మహిళా లీడర్లు సాధికారతో స్వయం ఉపాధి కోసం మహిళలకు ఎంతగానో ఉపయోడపడుతుందని అంతేకాకుండా మహిళలు స్వయం శక్తితో అన్ని రంగాల్లో ఆర్థికంగా ఎదగాలని ఆయన ఆకాక్షించారు. ఇందులో భాగంగా రెండు రోజుల శిక్షణలో మహిళలకు వివిధ రకాల లిప్పన్ ఆర్ట్స్, కొవ్వత్తుల తయారీ, పేపర్ బాక్సులు, స్టోరింగ్ క్లాత్స్, పూల తయారు, ఫ్యాబ్రిక్, పెయింటింగ్, నేర్చించి వాటికి కావాల్సిన కిట్లను అందిస్తారని నిర్వాహకులు తెలిపారు.



## నిరుధ్యోగ మహాధర్నాను విజయవంతం చేయాలి

### ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు

**వరంగల్ ప్రబాతవార్త మార్చి 24:**



రాష్ట్ర ప్రభుత్వం డైరెక్షన్‌లో లీకైన టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజిపై బిజెపి రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో నేడు హైద్రాబాద్ ఇందిరా పార్కులో నిర్వహించే కార్యక్రమానికి రాష్ట్ర స్థాయిలోని అన్ని జిల్లాల పరిధిలోని నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయ వంతం చేయాలని ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు డిమాండ్ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఏం చేసినా నడుస్తుందనే అహాంకారపు ధోరణితో రాష్ట్రంలో కెటిఆర్ కెసిఆర్‌ల పాలన చేస్తున్నారని టిఎస్‌పిఎస్సీ లీకేజితో నిరుధ్యోగుల జీవాతాలను వదిలి లిక్కర్ స్కాంలో ఇరుక్కున్న తన కవితను కాపాడు కోడానికి కుస్తీ పడుతున్నారిని అన్నారు. పేపర్ లీకేజిపై సంభందిత రాష్ట్ర మంత్రి వివరణ ఇవ్వాల్పింది పోయి ఏ సంభందం లేని కెటిఆర్ వివరణ ఇవ్వడంలో ఆంతర్యమేమిటో విధ్యార్థిలోకం ఆలోచించాలని అన్నారు. నిరుధ్యోగుల జీవితాలకంటే లిక్కర్ స్కాంలో ఇరుక్కున్న కల్వకుంట్ల కవిత భవిష్యత్తు ఏం ఎక్కువేం కాదని టిఎస్‌పిఎస్సీ భాగోతం సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి తెరవెనుక ఉన్న పెద్దలను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. గ్రూప్..1 ప్రశ్నాపత్రాలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంలోకి ఇతరులు వెల్లడం చూస్తుంటే ప్రభుత్వం కనుసన్నల్లోనే లీకైనట్టు తెలుస్తుందని అన్నారు. తక్షణమే టిఎస్‌పిఎస్సీ వ్యవహారం ఓ కొలిక్కి తీసుకు రావాలని బంగార తెలంగాణలో నిరుధ్యోగుల భవిష్యత్తు అంధాకారంగా మారుతోందని రానున్న రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం విధ్యార్థులతోనే కుప్ప కూలుతోందని హెచ్చరించారు.

## పశువులలో ఉచిత వైద్య శిబిరము

**నడికూడ,ప్రభతవార్త:**
నడికూడ మండలం నార్లాపూర్ గ్రామంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటి ఆద్వర్యంలో ఉచిత మెగా పశు వైద్య శిభిరము నిర్వహించారు.ఈ శిభిరానికి ముఖ్య అతిదులుగా మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి హాజరయి ఈ శిభిరాన్ని ప్రారంబించారు. రైతు సోదరులు ఉచిత శిభిరాన్ని సద్వినియోగం చేసుకొవాలని కోరారు. ఈ శిభిరంలో గర్బకోశ ఎదకురాని పశువులకు చికిత్స,దూడలకు నట్టల నివారణ మందుల పంపిణీ, ఎద్దులు మరియు పశువులకు అవసరమైన చికిత్సలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా 126 పశువులకు వివిద రకాల చికిత్సలు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శనిగపు నీలా, ఎంపిపి మచ్చ అనసూర్య,పరకాల ఏడి డా,రవికుమార్, నడికూడ పశువైద్యాదికారి డా,బాలక్రిష్ణ, సిబ్బంది కల్పన, రవిందర్, విమల, లాల్‌సింగ్, గోపాలమిత్ర కుమారస్వామి, హన్మంతరావు, పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు జిల్లా వ్యాప్తంగా 200సెంటర్ల ఏర్పాటు

**-అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : యాసంగి 2022-23ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండాలని, అలాగే జిల్లా వ్యాప్తంగా మొత్తం 200సెంటర్లను ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ తెలిపారు. శుక్రవారం అదనపు కలెక్టర్ చాంబర్‌లో జిల్లాస్థాయి ధాన్యం కొనుగోలు కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2022-23యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాల సిద్ధంగా ఉండాలని, జిల్లాలోఐకేపీ ఆధ్వర్యంలో 111, ప్రాథమిక సహకార సొసైటీల ఆధ్వర్యంలో 89 మొత్తం 200 కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయుటకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని, జిల్లాలో 30లక్షల 25వేల గన్నీబ్యాగులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆయా సెంటర్లలో కావాల్సిన సౌకర్యాలు, వేయింగ్ మిషన్స్, టార్పాలిన్స్, గన్నీస్, మ్యాచర్ మీటర్లు, ప్యాడీ క్లీనర్లు తదితర మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో ఈ సంవత్సరం యాసంగిలో వ్యవసాయశాఖ అంచనా మేరకు రెండు లక్షల 30వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రావచ్చునని, జిల్లాలోని



18బాయిలర్ రైస్ మిల్లర్లు అన్‌లోడింగ్‌కు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, డీసీవో కిరణ్ కుమార్, డీసీఎస్‌వో ఎం.రోజారాణి, డీఎం మార్కెటింగ్ నాగేశ్వర శర్మ, డీఎం సివిల్ సప్లయ్ సంధ్యారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీపై అక్రమంగా కేసులు పెట్టడం సరికాదు

**-టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర**

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి24 ప్రభాతవార్త : కాంగ్రెస్‌పార్టీ మాజీ జాతీయ అధ్యక్షుడు రాహుల్‌గాంధీపై బీజేపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం సరికాదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సింగపురం ఇందిర అన్నారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఇందిర మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామిక దేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశంలోని ప్రజల మధ్య కులాలు, మతాల పేరుతో చిచ్చుపెడుతోందని మండిపడ్డారు. దేశంలోని మైనార్టీ వర్గాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. మోదీ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలు పెంపుతూ సామాన్యుని నడ్డి విరుస్తుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తోందని, రైతు సమస్యలను పట్టించుకోవడం లేదని తెలిపారు. బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీపై అనేక తప్పుడు కేసులు పెట్టడంతోపాటు ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేసి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. అక్రమ కేసులకు కాంగ్రెస్‌పార్టీ బెదరదని రాహుల్‌గాంధీ నాయకత్వంలో దేశంలో మళ్లీ ప్రజాస్వామ్యం వర్ధిల్లు



తుందన్నారు. రానున్న రోజుల్లో దేశంలో రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రజలుధైర్యంగా ఉండాలని ఇందిర కోరారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, పీసీసీ సభ్యులు అమృతరావు, రాష్ట్ర నాయకులు లింగాజీ, మంచాల ఎల్లయ్య, మండల అధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్‌రెడ్డి, చింత ఎల్లయ్య, ఐలపాక శ్రీనివాస్, మారపాక వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెప్రగతి ద్వారా గ్రామాల అభివృద్ధి



లింగాలఘణపురం, మార్చి24 ప్రభాతవార్త : లింగాలఘణపురం మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల స్థాయి జాతీయ పంచాయతీ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై మండలంలోని మండలస్థాయి, జాతీయస్థాయి పంచాయతీ పురస్కారాలను ఎంపికైన గ్రామాలకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందచేశారు. ఈసందర్భంగా మండలస్థాయి జాతీయ పంచాయతీ పురస్కారాలకు ఎంపికైన గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలను, పంచాయతీ కార్యదర్శులను ఉపసర్పంచ్‌లను శాలువాలతో సన్మానించి ప్రశంసాపత్రాలను అందించి మెమెంటోలను బహుకరించి అభినందనలు తెలియచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కేంద్ర ఆర్థిక సంఘం నుంచి ఇచ్చేటటువంటి తలకు రూ.1632లకు సమానంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులనుంచి అంతే సమానంగా నేరుగా గ్రామపంచాయతీల ఖాతాలకు జమచేస్తు గ్రామల అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. దేశంలోని రాష్ట్రాలలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే ప్రతి గ్రామానికి నర్సరీ, వైకుంఠ ధామం, పల్లెప్రకృతివనం, సెగ్రిగేషన్ షెడ్, డంపింగ్‌యార్డు తదితర అభివృద్ధి పనులు చేపట్టి మౌలిక వసతుల కల్పనతోపాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి చేస్తున్న కృషికి నిదర్శనం అని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, కలిసి సమన్వయంతో పనిచేస్తే పల్లెలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచ్‌లు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## మండలస్థాయి జాతీయ పురస్కారాలు అందచేత

రఘునాథపల్లి, మార్చి24 ప్రభాతవార్త :



మండలపరిషత్ కార్యాలయంలో మండలస్థాయి జాతీయ పురస్కారాలు 2023 బహుమతి ప్రధాన కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది. రఘునాథపల్లి మండలంలో 12గ్రామపంచాయతీలకు జాతీయ అవార్డులు దక్కాయి. అందులో మంగలిబండతండా, రఘునాథపల్లి, నిడిగొండ, మండెలగూడెం, మాచారం, బానాజీపేట, అశ్వరావుపల్లి, కుర్చపల్లి, కిలాషాపురం, కంచనపల్లి, ఆంధ్రతండా, ఎల్లారెడ్డిగూడెం గ్రామాలు అవార్డులను గెలుచుకున్నాయి. ఈ కార్యక్రమంలోఎంపీపీ మేకల వరలక్ష్మి, జడ్పీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు బొల్లం అజయ్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోకల శివకుమార్, ఎంపీటీసీలు రచ్చ సోమనాథం, ఎంపీడీవో హాషీం, ఎంపీవో వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## రజక వృత్తిదారుల రాష్ట్ర మూడవ మహాసభల ఆహ్వానం

కొడకండ్ల, మార్చి24 ప్రభాతవార్త :



జిల్లాకేంద్రంలో హైదరాబాద్ రోడ్‌లోని విజయ ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 26న తెలంగాణ రజక వృత్తి దారుల సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు పోరాటాల పురిటిగడ్డ జనగామలో జరుపుకొనుటకు ఆహ్వానసంఘం ఏర్పాటుకు సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు మైలారపు వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎదునూరి మదార్, కొడకండ్ల జడ్పీఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రజక వృత్తిదారల సంఘం రాష్ట్ర నేతలతో పాటు వివిధ సామాజిక సంఘాలకు చెందిన ప్రముఖులు, శ్రేయోభిలాషులు హాజరవుతున్నారని రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ కొడకండ్ల రజక సంఘాన్ని ఆహ్వానిస్తుందని తెలిపారు. సమావేశంలో రజకసంఘం కొడకండ్ల పట్టణ అధ్యక్షుడు సట్టు సోమయ్య, ప్రధాన కార్యదర్శి దూదిగాని నాగరాజు, కోశాధికారి తాడూరి రాములు, ముఖ్యసలహాదారులు రెడ్డిరాజుల గురువయ్య, రాపోలు వెంకన్న పాల్గొన్నారు.

**జనగామ వార్త**

## విగ్రహ ప్రతిష్ఠాపనకు జడ్పీచైర్మన్‌కు ఆహ్వానపత్రిక అందచేత

చిల్పూర్, మార్చి24 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామ ప్రజాప్రతి నిదులు, పార్టీశ్రేణులు జనగామ జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి మల్కాపూర్ గ్రామంలోని శ్రీరుద్రేశ్వర స్వామి శివాలయం ప్రతిష్ఠ మహోత్సవం ఈనెల 25నుంచి 27వరకుజరిగే నూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ, అన్నదాన కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొంగర రవి, పోలపెల్లి రంజిత్‌రెడ్డి, ఉపసర్పంచ్ బబ్బుల వంశీ,రైతు కోఆర్డినేటర్ రాజ భూపతి, గ్రామశాఖ అధ్యక్షులు వెన్నం మాధవరెడ్డి, పద్మశాలికుల సంఘం అధ్యక్షులు కుసుమ రవీందర్, మంతెనరాజు, రమేష్ పాల్గొన్నారు.

## విద్యార్థులు పరీక్షలపట్ల భయం వీడాలి

జఫర్‌గఢ్, మార్చి24 ప్రభాతవార్త :



విద్యార్థులు పరీక్షల పట్ల భయం వీడాలని పాఠశాల ప్రధానోపాధ్యా యులు గణేష్‌రెడ్డి అన్నారు. హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో దాతలు నక్క భిక్షపతి రామ్‌పేట వాస్తవ్యులు జఫర్‌గఢ్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 40మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందచేశారు. ఈసందర్భంగా హెచ్ఎం సంస్థ ప్రతినిధి పల్లెరాజిరెడ్డి మాట్లాడుతూ పరీక్షలపట్ల భయం వీడి ప్రణాళికతో సిద్ధమైతే విజయం సులభం అవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పరీక్షలలో భయం లేకుండా సులువుగా ఉత్తీర్ణత సాధించేందుకు పలు అంశాలపట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

రఘునాథపల్లి, మార్చి24 ప్రభాతవార్త :



వీవోఏల చేత వెట్టిచాకిరి చేయించుకుంటున్న ప్రభుత్వం వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని మేకల నరేందర్, కొయ్యడ మల్లేష్ కోరారు. శుక్రవారం మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు వివోఏలు కొడిదేటి కుమార్ అధ్యక్షతన వివోఏలను ప్రభుత్వం గుర్తించ నందున నిరసన కార్యక్రమం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు మేకల నరేందర్, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు కొయ్యడ మల్లేష్ పాల్గొని మాట్లాడుతూ 20ఏళ్లుగా రాష్ట్రంలో మహిళా సాధికారత మహిళా సహకార అభివృద్ధికోసం ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవ చేసే విషయంలో మహిళలను చైతన్యపరిచి మహిళా సంఘాల స్థిరత్వం కోసం పనిచేస్తూ సమాజ అభివృద్ధికోసం పనిచేస్తున్న వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించకుండా వారిని నిర్లక్ష్యం చేయడం ఈ ప్రభుత్వానికి తగదని హెచ్చరించారు. వెంటనే రాష్ట్రంలో ఉన్న వీవోఏలందరిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. లేనియెడల మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గాదె రమేష్, జేరిపోతుల సుధాకర్, సాయిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, కడారి ఐలయ్య, సింగారపు నర్సింగారావు, రంగుశ్రీనివాస్‌గౌడ్, మచ్చ అబ్బయ్య, ఎంగలి నాగేష్,రాజు, వెంకటేశ్వర్లు, వీరునాయక్, వెంకటస్వామి, గణేష్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఏప్రిల్ 3న సీపీఐ ప్రజాపోరుయాత్ర బహిరంగ సభ

## - మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి



జనగామటౌన్, మార్చి24 ప్రభాతవార్త :

తెలంగాణ విభజన సందర్భంగా పార్లమెంట్‌లో ఇచ్చిన హామీల అమలుకై ఉమ్మడి వరంగల్‌జిల్లా వ్యాప్తంగా సీపీఐ పార్టీ ప్రజాపోరు యాత్ర ఈనెల 25నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని, అందులో భాగంగా ఏప్రిల్ 3వ తేదీన భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్. రాజారెడ్డి తెలిపారు. శుక్రవారం సీపీఐ జనగామ జిల్లా కార్యాలయంలో సీపీఐ పార్టీ జిల్లాసమితి సమావేశంలో పాతూరి ప్రశాంత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజారెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బయ్యారం ఉక్కుపరిశ్రమ రైల్వేకోచ్ ఫ్యాక్టరీ గిరిజన విశ్వ విద్యాలయం వంటి హామీలు ఇచ్చి తొమ్మిదేళ్లుగడిచినా నేటికి అమలు కాలేదని, తెలంగాణపై కక్షగట్టిన బీజేపీ మోడీ ప్రభుత్వం ఇక్కడ ఇచ్చినటువంటి వాగ్ధానాలను బీజేపీ పాలిత ప్రాంతాలకు తరలించి తెలంగాణ యువతకు కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని, పార్లమెంట్‌లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్‌చేస్తూ సీపీఐ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో సమస్యల సాధనకోసం సీపీఐ ఆధ్వర్యంలో ప్రజాపోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్దఎత్తున అండదండలు అందించాలని కోరారు. పోరుయాత్ర జనగామ జిల్లాలో ఏప్రిల్ 2వ తేదీన చిల్పూర్, తరిగొప్పుల, నర్మెట మండలాల్లో పర్యటించి అక్కడ బస అనంతరం ఏప్రిల్ మూడవ తేదీన ఉదయం బయలుదేరి హన్మంతాపూర్, వడ్లకొండ మీదుగా జనగామ చేరుకుని వడ్లకొండ రోడ్డునుంచి పాదయాత్రగా బయలుదేరి 11గంటలకు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సభలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తగ్గాలపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర యువజన నాయకులు పాల్గొంటారని రాజారెడ్డి తెలిపారు. సమావేశంలో పాతూరి సుగుణమ్మ, మంగళంపల్లి జనార్ధన్, చొప్పరి సోమయ్య, కావటి యాదగిరి, పైస రాములు, రమేష్, మల్లేశం, ఎల్లయ్య, కుమారస్వామి పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీపై బీజేపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం తగదు



పాలకుర్తి, మార్చి24 ప్రభాతవార్త :

ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీపై బీజేపీ ప్రభుత్వం అక్రమకేసులు బనాయించడం నిరసనగా కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా పీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పడుతున్న ఇబ్బందులు చూసి వాటిని తెలుసుకునేందుకు గతంలో భారత్ జుడో యాత్ర చేపట్టి ప్రజాసమస్యలను తెలుసుకుంటున్న క్రమంలో యాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యకు పాల్పడుతూ రాహుల్‌గాంధీపై అక్రమ కేసులను బనాయించడం తగదన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన కుటుంబాన్ని కాంగ్రెస్‌పార్టీపై అప్రతిష్టపాలు చేసేందుకు బీజేపీ ప్రయత్నాలు చేయడం సమంజసం కాదన్నారు. రాహుల గాంధీపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలనుదేశ ప్రజలు గమనిస్తున్నారని, 2024లో బీజేపీ ప్రభుత్వానిన భూస్థాపితం చేయడం ఖాయమంటూ రాహుల్‌గాంధీపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా బయపడే ప్రసక్తే లేదని కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు రాహుల్‌గాందీ వెంట ఉంటూ కాంగ్రెస్‌పార్టీ గెలుపుకోసం వీర సైనికులుగా పనిచేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు సురేష్‌నాయక్, క్రిష్ణమూర్తి, భాస్కర్, కామారెడ్డిగూడెం ఎంపీటీసీ మహ్మద్ జాకీర్, మాదాసు హరీస్, గాదెపాక ఎల్లయ్య, మాడరాజు యాకయ్య, భార్గవ్, శ్రీను, రవి, స్వామి పాల్గొన్నారు.

## మల్లన్న అరెస్టు అప్రజాస్వామికం

జనగామ టౌన్, మార్చి24 ప్రభాతవార్త :

ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న అరెస్ట్ అప్రజాస్వామికమని బీసీ సంక్షేమసంఘం జనగామ పట్టణ అధ్యక్షుడు సిద్ధం శివకుమార్ తీవ్రంగా విమర్శించారు. ప్రజలు ఎదురొనకంటున్న అనేక సమస్యలపై క్యూ న్యూస్ ద్వారా వెలుగులోకి తెస్తూ వాటి పరిష్కారానికి మార్గాలు అన్వేషిస్తూ ఎప్పుటికప్పుడు ప్రజలను సంఘటితం చేస్తున్న తీన్మార్ మల్లన్నపై సీఎం కేసీఆర్ తప్పుడు కేసులు నమోదు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానాలను లెవనెత్తితే పోలీసులతో అక్రమ కేసులు బనాయించడం ప్రజాస్వామ్యమా.. లేకపోతే నియంతలా పాలనా.. అని శివకుమార్ ప్రశ్నించారు. తెలంగాణ అఫ్ఘనిస్తాన్ కన్నా అధ్వాన్నంగా మారిందని ధ్వజమెత్తారు. ప్రశ్నించడం తెలంగాణ తెగువ అని అన్నారు. తెలంగాణ తెచ్చుకుంది నీళ్లు, నిధులు, నియామకాల కోసం అయితే వాటిమీద ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేసి జైల్లో పెడతారా అని ఘాటుగా విమర్శించారు. తీన్మార్ మల్లన్నను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## 27న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలి

పాలకుర్తి, మార్చి24 ప్రభాతవార్త :

ఈనెల 27న జనగామలో జరిగే జనచైతన్య యాత్ర బహిరంగ సబను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎస్.రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఐలమ్మ స్మారక భవనం ముందు జనచైతన్య యాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మతోన్మాద బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలను ఎండగట్టడానికి రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాల ప్రభావాన్ని ప్రజల్లోకి పెద్దఎత్తున తీసుకపోవడానికి ఉపయోగపడుతున్న ఈ యాత్రకు ప్రజలందరు పెద్దఎత్తున మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, సోమసత్యం, ముస్కు ఇంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, కె.రమేష్ పాల్గొన్నారు.

## చిరుధాన్యాలపై విద్యార్థులకు అవగాహన

జనగామ టౌన్, మార్చి24 ప్రభాతవార్త :

పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషణ పక్షం కార్యక్రమాన్ని శుక్రవారం రైల్వేస్టేషన్ ప్రాంతంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.కృష్ణమూర్తి అధ్యక్షతన చిరుధాన్యాలు వాటి ఉపయోగం, ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సదస్సులో రాగులు, సజ్జలు, కొర్రలు, సామలు, ఊదలు, అండుకొర్రలు, అరికెలు మొదలైన వాటిలో ఎక్కువ పోషకవిలువలు, మాంసకృత్తులు, విటమిన్ బి12, బి17, బి6, పీచు పదార్థాలు కలిగి ఉంటాయని వివరించారు. చిరుధాన్యాలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా మంచివని, చిరుధాన్యాల్లో పిల్లలకు, వృద్ధులకు కావాల్సిన పోషకాలు ఎక్కువగా ఉండటం చేత వీటిని ఉపయోగించాలని ప్రచారం చేయాలని సూచించారు. వాటిని ఉపయోగించే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు వేముల స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## మండలస్థాయి జాతీయ పురస్కారాల అందచేత

పాలకుర్తి, మార్చి24 ప్రభాతవార్త :

జాతీయ స్థాయి దీన్‌దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం గ్రామపంచాయతీ అవార్డులలో మండలపరిధిలో 15గ్రామపంచాయతీలకు ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులను శుక్రవారం మండలకేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో అందచేశారు. ఈసందర్భంగా ఎంపీపీ నల్లా నాగిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పథకాలకు ప్రభుత్వం అవార్డులు ప్రకటించడం అందచేయడం హర్షణీయం అన్నారు. గ్రామాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు మరిన్ని అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు మదార్, ఎంపీడీవో అశోక్‌కుమార్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

## జాతీయ పంచాయతీ పురస్కారాల ప్రధానం చేసిన ఎమ్మెల్యే



చిల్పూర్, మార్చి24 ప్రభాతవార్త :

జాతీయ పంచాయతీ పురస్కారాలకు ఎంపికైన గ్రామాల సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అభినందనలు తెలిపారు. శుక్రవారం చిల్పూర్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత బాలరాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండలస్థాయి జాతీయ పంచాయతీ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డితోకలిసి ఎమ్మెల్యేడాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మండలస్థాయి నేషనల్ పంచాయతీ పురస్కారాలకు ఎంపికైన గ్రామాలకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందచేశారు. ఈసందర్భంగా మండలస్థాయి జాతీయ పంచాయతీ పురస్కారాలకు ఎంపికైన గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలను, పంచాయతీ కార్యదర్శులను ఉపసర్పంచ్‌లను శాలువాలతో సన్మానించి ప్రశంసాపత్రాలను అందించి మెమెంటోలను బహుకరించి అభినందనలు తెలియచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కేంద్ర ఆర్థిక సంఘం నుంచి ఇచ్చేటటువంటి తలకు రూ.1632లకు సమానంగా రాష్ట్ర ప్రబుత్వం కూడా రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులనుంచి అంతే సమానంగా నేరుగా గ్రామపంచాయతీల ఖాతాలకు జమచేస్తు గ్రామల అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. దేశంలోని రాష్ట్రాలలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే ప్రతి గ్రామానికి నర్సరీ, వైకుంఠధామం, పల్లెప్రకృతివనం, సెగ్రిగేషన్ షెడ్, డంపింగ్‌యార్డు తదితర అభివృద్ధి పనులు చేపట్టి మౌలిక వసతుల కల్పనతోపాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి చేస్తున్న కృషికి నిదర్శనం అని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, కలిసి సమన్వయంతో పనిచేస్తే పల్లెలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచ్‌లు, ముఖ్యనాయకులు పాల్గన్నారు.

## సంక్షేమ పథకాలతో గ్రామాల అభివృద్ధి

జఫర్‌గడ్, మార్చి24 ప్రభాతవార్త :



సీఎంకేసీఆర్ సంక్షేమ పథకాలతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. శుక్రవారం కార్యాలయంలో ఎంపీపీ రడపాక సుదర్శన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండలస్థాయి, జాతీయ పంచాయతీ పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మండలస్థాయి నేషనల్ పంచాయతీ పురస్కారాలకు ఎంపికైన గ్రామాలకు ప్రశంసపత్రాలు, మెమోంటోలు అందచేశారు. మండలస్థాయి, జాతీయ పంచాయతీ పురస్కారాలకు ఎంపికైన గ్రామాల సర్పంచ్‌లను, ఎంపీటీసీలను, పంచాయతీ కార్యదర్శులను, ఉపసర్పంచ్‌లను శాలువాలతో సన్మానించి ప్రశంసాపత్రాలను అందించి మెంటోలను బహుకరించి అభినందించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లెప్రగతి ద్వారా గ్రామపంచాయతీలకు నేరుగా గ్రామపంచాయతీ ఖాతాలకు నిధులు జమచేస్తుండడంతో గ్రామ పంచాయతీలలో అభివృద్ధి పనులు చేపట్టడానికి నిధులు అందుబాటులో ఉండడంతో ఆ నిధులను సద్వినియోగం చేసుకుంటు రాష్ట్రంలోని గ్రామలు ప్రగతి పథంలో దూసుకెళ్లుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి చేస్తున్న కృషికి నిదర్శనం అని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, కలిసి సమన్వయంతో పనిచేస్తే పల్లెలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, జడ్పీటీసీ బేబి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం కృషి చేయాలి

**-జెడ్పిటిసి గొర్రె సాగర్**

**-ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం**



*చిట్యాల, మార్చి 24, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని జెడ్పిటిసి గొర్రె సాగర్, మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ అన్నారు. జాతీయ పంచాయితీ ప్రధానోత్సవాలలో భాగంగా దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయితీ సతత్ వికాస్ పురస్కార్ అవార్డుల మండల స్థాయి కార్యక్రమం ఎంపిపి దావు వినోద వీరరెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా 9 విభాగాలలో అభివృద్ధి కనపరిచిన నవాబుపేట గ్రామ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధారత్నాకర్‌రెడ్డి, పంచాయితీ కార్యదరి ్శ సుచరితను ఘనంగా సన్మానించారు. అలాగే చింతకుంట రామయ్యపల్లి, జూకల్, చల్లగరిగా, తిరుమలాపురం, భావుసింగ్‌పల్లి, ఒడితల, నైన్‌పాక, చైన్‌పాక, అందుకుతండా, కాల్వపల్లి వివిధ శాఖల్లో ప్రథమ, దిత్వీయ తృతీయ స్థానాల్లో నిలువగా ఆయా గ్రామాల సర్పంచులను, పంచాయితీ కార్యదర్శులను శాలువాలు, మెమొంటోలు, ప్రశంసా పత్రాలను అందించి ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జెడ్పిటిసి గొర్రె సాగర్, మండల స్పెషల్ అతిథులుగా జెడ్పిటిసి గొర్రె సాగర్, మండల స్పెషల్ ఆఫీసర్ శైలజ హాజరై మాట్లాడారు. గ్రామాల అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేసిన ప్రజా ప్రతినిధులకు పంచాయితీ కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. మిగతా గ్రామ పంచాయితీలు వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మండల స్థాయి అవార్డులతో సరిపుట్టుకోకుండా జిల్లా రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకుని జాతీయ స్థాయి అవార్డుల కోసం గ్రామ పంచాయితీలు పోటీపడాలని కోరారు. నేషనల్ అవార్డుల కోసం నవాబుపేట గ్రామం 9 విభాగాల్లో అవార్డులు సాధించడం అభినందనీయమని సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధారత్నాకర్‌రెడ్డిని పొగడ్తలతో కొనియాడారు. సమావేశంలో తాశీల్దార్ సమ్మయ్య, ఎంపిడివో రామయ్య, ఎంపిఓ రామకృష్ణ, సర్పంచులు కర్రె మంజుల అశోక్‌రెడ్డి, సిద్దంకి భాస్కర్, తొట్ల లక్ష్మి ఐలయ్య, ముకిరాల మధు వంశీకృష్ణ, దామర బోయిన నారాయణరావు, జవహర్, హ్రజత్ బేగం శంషుద్దీన్, పుట్టపాక మహేందర్, పులి సునీత అంజిరెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.






## ఉత్తమ గ్రామ పంచాయితీలకు ఘనంగా సన్మానం

*టేకుమట్ల, మార్చి 24, ప్రభాతవార్త*



టేకుమట్ల మండలంలోని 14 గ్రామ పంచాయితీలకు నేషనల్ పంచాయితీ అవార్డు ఎంపిక కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దిన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయితీ పంచాయిత్ స్టేట్ వికాస్ పురస్కార్ మండల స్థాయి అవార్డుల ఘన సన్మాన కార్యక్రమం రామకృష్ణాపూర్ (టి) ఎంఆర్‌సి బిల్డింగ్‌లో టేకుమట్ల ఎంపిపి రెడ్డిమల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి ఆద్వర్యంలో సర్పంచ్‌లకు కార్యదర్శలకు ఘనంగా సన్మానం చేశారు. శుక్రవారం ఎంపిడివో అనిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎంపిపి రెడ్డ మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి హాజరై రాఘవరెడ్డిపేట అంకుషాపూర్, రామకృష్ణార్ (టి) వెంకట్రావుపల్లి, ఆశిరెడ్డిపల్లి, పంగిడిపల్లి, వెలిశాల టేకుమట్ల, మందలోరిపల్లి, కుందనపల్లి రామకృష్ణాపూర్ (వి) గ్రామాల సర్పంచ్‌లకు కార్యదర్శలకు సన్మానం చేశారు. అనంతరము వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేసిన ప్రజా ప్రతినిధులకు పంచాయితీ కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ సురేష్, సీనియర్ అసిస్టెంట్ మండల అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన సర్పంచ్‌పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

*పర్వతగిరి, మార్చి 24, ప్రభాతవార్త*



కులం పేరుతో దూషించిన సర్పంచిని వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాని శిక్షించాలని కేవీపీఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పోడేటి దయాకర్ అన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కేరెల్లి గ్రామంలో దళితులను గుడిలోకి రాకుండా అవమానపరిచిన సర్పంచ్‌ని వెంటనే భర్తరాఫ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు పెట్టాలని దళితులకు క్షమాపణ చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం ఏకాంబరం, పసునూరి మమేందర్, ఆబర్ల రాజు, కొండేటి వెంకటేష్, ఒగ్గు శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్య వైద్యానికి సిఎం కేసిఆర్ పెద్దపీట

**ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్**

*ములుగు, మార్చి 24, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ విద్య వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ములుగు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ డిపార్ట్‌మెంట్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఆరోగ్య అవగాహన కార్యక్రమానికి ఎంపీపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె హెల్త్ కిట్స్‌ను విద్యార్థులకు అందజేశారు. ఎంపీపీ శ్రీదేవి సుధీర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు మన ఊరు మన బడి ప్రోగ్రాంలో రూ. 7 వేల కోట్ల బడ్జెట్ కేటాయించిందని, ములుగు జిల్లాలో అనేక పాఠశాలలు కార్పోరేటెడ్ స్థాయిలో రూపుదిద్దుకుంటున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పనకు ముఖ్యమంత్రి కేసిఆర్ కోట్లాది రూపాయల నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. అలాగే ఉపాధ్యాయుల సౌకర్యం కోసం బదిలీలు, పదోన్నతులు సైతం చేపడుతుందని ఆమె తెలిపారు. అలాగే ప్రజలకు వైద్య సౌకర్యం కల్పించేందుకు రాష్ట్రంలో గ్రామ గ్రామాన పల్లె దవఖానాలు ప్రవేశపెట్టి గ్రామీణ స్థాయిలో వైద్యం ప్రజలకు అందిస్తూ ఆరోగ్యం కాపాడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కార్పోరేట్ స్థాయి ఆసుపత్రులు ఏర్పాటు చేస్తూ వైద్యులను నియమిస్తూ ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇస్తున్నారని తెలిపారు. నిరుపేదలకు వైద్యం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లక్షలాది రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నారని తెలిపారు. మల్లంపల్లి ఆయూష్ డా. సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్, కార్యదర్శులకు బాధ్యతలు పెరిగాయి

**-ఈ సన్మానం ఎంతో తృప్తినిచ్చింది**

**-ప్రభుత్వ నిర్ణయం ఎంతో హర్షదాయకం**

**-గ్రామాభివృద్ధికి పెద్దలుగా నీ బాధ్యతలు పెంచాయి**

**-మండల స్పెషల్ అధికారి అలెం అప్పయ్య**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

గ్రామాల అభివృద్ధికి 5 సంవత్సరాల పాటు నడుం బిగించి పాటు పడిన సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు బాధ్యతలు పెరిగే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ఎంతో బాగుందని మండల స్పెషల్ అధికారి అలెం అప్పయ్య, ఎంపీడీవో ప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ గొంది వాణిశ్రీ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం జరిగింది. మండలం పరిధిలోని అన్ని గ్రామాల నుండి సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులు, మండల కో.ఆప్షన్ మెంబర్ హాజరయ్యారు. గ్రామాల వారీగా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిని శాలువాతో సన్మానించి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. జడ్పీవైస్ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి, తహసిల్దార్ ములకనూరిశ్రీనివాస్, ఎంపీపీ మండల కో.ఆప్షన్ మెంబర్ దిలావర్‌ఖాన్, సర్పంచ్‌లకు, కార్యదర్శులకు శాలువాలతో సన్మానించారు. మొదటగా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు గడ్డం అరుణ మాట్లాడుతూ .. సర్పంచ్, పంచాయతీ సెక్రటరిలకు ఈ సన్మానం ఎంతో తృప్తినిచ్చిందని తెలిపారు. సర్పంచ్ పదవి చేపట్టినప్పటి నుండి గ్రామాలలో చేసిన అభివృద్ధి తెలిసిన వారి వద్ద అప్పులు తెచ్చి రోడ్డు పనులు చేశామన్నారు. ఇప్పటి వరకు కూడా ఆ పనులకు బిల్లులు రాలేదని సర్పంచ్‌లందరం అప్పుల ఊబిలో కూరుకుపోయామని అన్నారు. నాలుగు సంవత్సరాలు గడిచినప్పటికి సర్పంచ్‌ల మొర ఆలకించిన దాఖలాలు లేవన్నారు. జిల్లా కలెక్టర్, గిరిజన మంత్రి సత్యవతిరాథోడ్ దృష్టికి తీసుకుపోయినప్పటికి ఫలితం లేకుండా పోయిందని అన్నారు. కానీ మండల స్పెషల్ అధికారి అప్పయ్య, ఎంపీడీవో, తహసిల్దార్ సర్పంచ్‌లకు సహకరించాలని ఎంతో చేదోడు వాదోడుగా ఉన్నారని అన్నారు. ఆలెం అప్పయ్య మాట్లాడుతూ .. సర్పంచ్‌లకు, కార్యదర్శులకు ఈ సన్మానం ఎంతో బాధ్యతలను పెంచిందని అన్నారు. అధైర్య పడకుండా గ్రామప్రజలకు సేవ చేయడమే అదృష్టంగా భావించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచ్‌లు, అన్ని గ్రామాల పంచాయతీ సెక్రటరిలు, తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించాలి

*పర్వతగిరి, మార్చి 24, ప్రభాతవార్త*



పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు సకాలంలో అందడం లేదు దీని వల్ల వారి కుటుంబం త్రీవ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాయని వీరిలో ఎక్కువ శాతం షెడ్యూల్ క్యాస్ట్ ఎస్సీ నియోజకవర్గానికి చెందినవారే ఉన్నారని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొండేటి ధర్ అన్నారు. సకాలంలో జీతాలు చెల్లించాలని భారతీయ జతనా పార్టీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో ప్రభుత్వానికి ఎంపిడివో ద్వారా మెమోరాండం అందించారు. ఈ కార్యక్రమంలో బత్తిని దేవేందర్, మండల ఉపాధ్యక్షులు మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు మాలోతు శ్రీనివాస్‌నాయక్, వినోద్‌కుమార్, చీమల చంద్ర, నర్సయ్య, వెంకన్న, యాకయ్య, భాస్కర్, ఏడెల్లి సుధాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## సీల్ టెండర్ ద్వారా దక్కించుకున్న తైబజారు టెండర్

*పర్వతగిరి, మార్చి 24, ప్రభాతవార్త*

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో శుక్రవారం గ్రామపంచాయతీలో ఎంపీవో శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన తైబజార్ బహిరంగ వేలంలో గత సంవత్సరం కంటే వేలం తక్కువగా వచ్చినందున సీల్డ్ టెండర్ ద్వారా నిర్వహించారు. సీల్డ్ టెండర్లో నలుగురు పాల్గొనగా 7,03,116 రూపాయలకు అదోండ బిక్షపతి దక్కించుకున్నారు. జీపీ నిబంధన న రపకారం వారంతపు సంతలో రుసుములు వసూలు చేసుకో వాలన్నారు. సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్, కార్యదర్శి రఘు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పల్లె ప్రగతి దేశానికే ఆదర్శం



<u>మరిపెడ, మార్చి24, ప్రభాతవార్త</u>

తెలంగాణ రాష్ట్రంలో పలు గ్రామాలలో జరిగిన పల్లెప్రగతి దేశానికే ఆదర్శమని డోర్నకల్ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటికేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి గుగులోతు అరుణ రాంబాబు అధ్యక్షతన మరిపెడ,చిన్నగూడూరు మండలాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలలో ప్రతిభ కనబర్చిన గ్రామపంచాయతీలకు ఉత్తమ జాతీయ దీన్‌దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ వికాస్ పురస్కారానికి ఎంపికైన గ్రామపంచాయతీలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామపంచాయతీలకు అవసరమైన మౌళిక వసతుల కల్పన చేస్తూ అభివృద్ధి బాటలు వేసింది ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. హరితహారం పథకంతో రాష్ట్రంలో ఎటుచూసినా పచ్చదనం విరజిల్లుతుందన్నారు. జాతీయ సంస్థలు ప్రకటించిన 20ఉత్తమ గ్రామపంచాయతీలలో 19తెలంగాణ రాష్ట్రానికే రావడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయసంస్థ ఛైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, జెడ్పిటిసి శారదరవీందర్, వైస్ ఎంపిపి అశోక్‌రెడ్డి, చిన్నగూడూరు ఎంపిపి వల్లూరి పద్మావెంకట్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్, జిల్లా ఇంచార్జ్ డిపివో ధన్‌సింగ్, ఏపిఓ పూర్ణచందర్, వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లే పునాదులు

<u>మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త</u>

గ్రామాలు అభివృద్ధి చెందితేనే మండలం అభివృద్ధి చెందుతుందని ఆదిశగా సర్పంచ్‌ల పాత్ర గ్రామాభివృద్ధిలో ఎంతో కీలకం అని జిల్లా ప్రజాపరిషత్ పరిపాలన అధికారి రమాదేవి అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని మండలప్రజాపరిషత్ కార్యాలయంలో జాతీయ గ్రామపంచాయతీ దీన్‌దయాల్ పంచాయతీసత్ పురస్కారంలో భాగంగా మండలస్థాయి అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన మండలంలోని సాదుతండా సర్పంచ్ భూక్య వినోద, కార్యదర్శి శ్రీనివాస్, మల్యాల సర్పంచ్, కార్యదర్శి, జంగిలికొండ సర్పంచ్ పంజాల యాకసాయిలు, కార్యదర్శి మహేష్,



ఇస్లావత్‌తండ(ఎస్) సర్పంచ్ బోడ లక్ష్మణ్, కార్యదర్శి వీరన్న, లక్ష్మిపురం(బి) షఫియుద్దీన్, కార్యదర్శి కుమార్, పర్వతగిరి సర్పంచ్ ఇనుగుర్తి శ్యాం, కార్యదర్శి పార్వతి, రెడ్యాల గ్రామసర్పంచ్ వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, కార్యదర్శి లకు అభినందన సభను ఏర్పాటు చేసి ప్రశంసపత్రాలతో పాటు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఉత్తమ గ్రామపంచాయితీగా మండలస్థాయి కాకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయికి ఎంపిక అయ్యే విధంగా గ్రామాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భూక్య మౌనిక, వైస్‌ఎంపిపి ఎల్ది మల్లయ్యగౌడ్, ఎంపిడివో వెంకటేశ్వర్లు, సిడిపివో డెబోర, మండల పంచాయతీ అధికారి హరిప్రసాద్, వ్యవసాయఅధికారి తిరుపతిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిబి వ్యాధి నిర్మూలనకు కృషిచేయాలి




<u>మహబూబాబాద్ రూరల్, మార్చి24, ప్రభాతవార్త</u>

సమాజంలో ప్రతిఒక్కరు బాధ్యతగా టిబివ్యాది నిర్మూలన కోసం కృషిచేసినప్పుడే నిర్మూలన సాధ్యమవుతుందని ప్రాథమిక వైద్యఆరోగ్య అధికారి సుధీర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో టిబి నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే గ్రామాలల్లో ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు, వైద్యసిబ్బంది వ్యాదుల నిర్మూలన కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంతో కృషిచేస్తున్నారని అందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు, ప్రాథమిక వైద్యఆరోగ్యకేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

<u>మహబూబాబాద్/నెహ్రూసెంటర్, మార్చి24, ప్రభాతవార్త</u>

ఉపాధ్యాయుల సప్లమెంటరీ వేతనాలు, పిఆర్‌సి బకాయిలు, సెలవు వేతనాలు, మెడికల్ రియంబర్స్‌మెంట్, ఇతర బిల్లులను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఏ.మురళీకృష్ణ, సంచు శ్రీశైలరే.మాధవ్, ఎస్.మల్లారెడ్డి, కవితలు అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయం ఎదుట పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రకమిటి పిలుపుమేరకు నిరసన వ్యక్తంచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న బకాయిలతోపాటు అనేక సమస్యలతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ఎస్‌కె యాకుబ్, విష్ణువర్ధన్‌రెడ్డి, మైస శ్రీనివాస్, బీముడు, చాగంటి ప్రభాకర్, ఎస్.స్వప్న, తండ సదానందం, నాగమల్లయ్య, రమేష్, భద్రునాయక్, విష్ణువర్ధన్, మంజుల, జనార్ధనచారి, విద్యాసాగర్, జీవన్, రమణమ్మ, అదినాయక్, సురేష్, కవిత, రమ్య, శివ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు పూర్తిచేయాలి



<u>మహబూబాబాద్, మార్చి24, ప్రభాతవార్త</u>

మున్సిపాలిటి పట్టణంలో పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తిచేయాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం 22వ వార్డులోని ముస్లిం కబరస్తాన్, ఈద్గాలను కమీషనర్ ప్రసన్నరాణితో కలసి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలు ప్రార్ధనలు నిర్వహించుటకు తటు ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న కాంపౌండ్‌వాల్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులకు, కాంట్రాక్టర్‌లకు పలు సూచనలు చేశారు. హిందుస్మశానవాటికలో పెండింగ్ పనులను పూర్తిచేయాలన్నారు. కబరస్తాన్‌రోడ్‌లో సుందరీకరణ పనులు చేపట్టాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఫ్లోర్‌లీడర్ అజయ్‌సారధి, కోఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, ఎఈ సురేష్, శానిటరి ఇన్‌స్పెక్టర్ శ్రీహరి, మైనార్టీ నాయకులు ఇబ్రహిం, పెరుగు కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్తింటి వేధింపులకు వివాహిత బలి

<u>మరిపెడ, మార్చి24, ప్రభాతవార్త</u>



అత్తింటి వేధింపులకు తాళలేక వివాహిత మహిళ బలైన సంఘటన మండలంలోని జమ్ముల తండాలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన సాయిప్రతిష్ట(ప్రత్యూష) (24) భర్త మహేష్ వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి రెండుసంవత్సరాల పాప ఉండగా ప్రస్తుతం గర్భవతిగా ఉంది. కొంతకాలంగా భర్త, అత్తమామ వరకట్నం కోసం వేదిస్తున్నారని తెలిపారు. వేధింపులకు తాళలేక ఇంట్లో ఉన్న పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకుంది. తల్లిదండ్రుల పిర్యాదు మేరకు మరిపెడ పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మహబూబాబాద్



వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## మరిపెడ నూతన కమీషనర్‌గా రాజు

<u>మరిపెడ, మార్చి24, ప్రభాతవార్త</u>



మరిపెడ మున్సిపల్ కమీషనర్‌గా ఏ.రాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సెక్రటరియెట్‌లో పనిచేస్తున్న రాజుకు మరిపెడ మున్సిపల్ కమీషనర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటి అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. మున్సిపాలిటిని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్, కౌన్సిలర్లు, సిబ్బంది సహకరించాలని కోరారు.

## క్షయవ్యాధి నిర్మూలన కృషికి తగిన గుర్తింపు

<u>మరిపెడ, మార్చి24, ప్రభాతవార్త</u>




మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ గుగులోతు రవిని శుక్రవారం మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో ప్రపంచ క్షయవ్యాది నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ శశాంక చేతులమీదుగా ప్రశంసపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ.. గత కొంతకాలంగా క్షయవ్యాది నిర్మూలనకు విశేషకృషిచేసినందుకుగాను ప్రశంసపత్రాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి హరీష్‌రాజ్, ఉపవైద్యాధికారి మురళీధర్ పాల్గొన్నారు.

## నాయిబ్రహ్మణ సంఘం నూతన కమిటీ ఎన్నిక



<u>మహబూబాబాద్/నెహ్రూసెంటర్, మార్చి24, ప్రభాతవార్త</u>

పట్టణ నాయిబ్రహ్మణసేవా సంఘం నూతన కమిటీని శుక్రవారం రైల్వే ఆడిటోరియంలో సంఘం బాధ్యులు జంపాల గోపాల్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం పట్టణ అధ్యక్షునిగా ఆగుర్తి రాము, ప్రధానకార్యదర్శిగా సమ్మెట రాము, ఉపాధ్యక్షులుగా ఆలేటి లక్ష్మణ్, జంపాల అశోక్, సహాయకార్యదర్శులుగా ఆగుర్తి వెంకటేష్, ఇన్నారపు అనిల్, కోశాధికారిగా ఇన్నారపు రాము, ప్రచారకార్యదర్శిగా ఆదిమూలం బాబు, కమిటీసభ్యులుగా ఇన్నారపు రంజిత్, శ్రీగాధ రాజేందర్, జంపాల కృష్ణ, దాసు వెంకన్న, జంపాల రాజులు ఎన్నికయ్యారు.

## వికలాంగులకు 5శాతం కేటాయించాలి



<u>కురవి, మార్చి24, ప్రభాతవార్త</u>

రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన డబుల్‌బెడ్‌రూం ఇళ్లలో వికలాంగులకు 5శాతం కేటాయించాలని ఎన్‌పిఆర్‌డి జిల్లా ప్రధానకార్యదర్శి సయ్యద్ ఖాజా అన్నారు. శుక్రవారం తహశీల్దారు ఇమ్మానుయేల్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్లలో వికలాంగులకు 5శాతం కేటాయించాలని చట్టంలో ఉన్నప్పటికీ ఎక్కడా కూడా కేటాయించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వికలాంగులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లలో 5శాతం చట్ట నిబందన అమలు చేయాలని కోరారు. వికలాంగులకు కొత్తరేషన్‌కార్డులు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రడం గౌరమ్మ, కర్నాటి మల్లిఖార్జున్, ముత్తినేని సీతారామయ్య, ఇర్రి యాకయ్య, ఎల్ది మహేష్, రడం సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొత్త,పాత కాదు,అందర్నీ కలుపుకుపోతా : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

### _కంటికి రెప్పలా కాపాడుకుంటా

నెల్లికుదురు, మార్చి 24, ప్రభాతవార్త



పార్టీలో చేరిన వారిని కొత్త, పాత అనేది ఏమి తేడా చూడకుండా ప్రతి ఒక్కర్నీ కలుపుపోతానని,పార్టీకి కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని మండలంలోని పార్వతమ్మగూడెం స్టేజీవద్ద ఎంకెఆర్ గార్డెన్‌లో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ఎమ్మెల్యే మాట్లాడుతూ....ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ ప్రజలకోసం దేశంలో ఎక్కడ అమలు చేయనటువంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఇటీవల కురిసిన ఆకాల వర్షాలకు పంటనష్టపోయిన రైతులను ముఖ్యమంత్రి తీవ్రమైన జ్వరంతో ఉన్నా తన ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా స్వయంగా రైతుల పంటలను పరిశీలించి కేవలం ఒకేఒక గంట వ్యవదిలో రూ.10వేలు ఎకరాకి ఒక్కంటికి నష్టపరిహారాన్ని ప్రకటించిన రైతు బాంధవ్యుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అని కొనియాడారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమపథకాల్లో ప్రతిఇంటికి, గడపగడపు చేరుతున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త నడుం బిగించాలన్నారు. పార్టీ భలోపేతాని కృషిచేసేవారిని పార్టీ గుర్తిస్తుందని, రాబోవు రోజుల్లో ఎన్నికలు సమీపిస్తుందున్న ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు,వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, జిల్లా రైతు కోర్డీనేటర్ భూక్య బాలాజీ, తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ కనరబోయిన విజయ్‌యాదవ్,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకటరెడ్డి,మండల కోప్షన్ సభ్యులు ఎండి రహిమాన్,వివిద గ్రామాల సర్పంచ్‌లు బీరవెళ్ళి యాదగిరిరెడ్డి,పరుపాటి రుక్మిణీ, కొమ్ము అనీల్, బీముడు, ఉబ్బని అనీల్, ఎంపిటీసి వెన్నాకుల వాణి,పార్టీ నాయకులు యాసం రమేష్, వెన్నాకుల శ్రీనివాస్, రామచంద్రులతోపాటు వివిద గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## బంధువులతో సందడిగా... మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నర్సింహులపేట, మార్చి 24, ప్రభాతవార్త



మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలోని బంధువుల ఓ శుభ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై శుక్రవారం బంధువులతో సందడిగా, సరదాగ గడిపారు. గ్రామానికి ఊహించని విదంగా మంత్రి రావడంతో గ్రామ ప్రజలు సెల్ఫి ఫోటోలతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రజిత వెంకన్న, ఎంపిటీసి అనీల్ కుమార్, ఉప సర్పంచ్ రాంపల్లి రమేష్,నాయకులు సోమేశ్వర్‌రావు, సత్యనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామాలుగా సర్పంచ్‌లు తీర్చిదిద్దాలి

### -డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్

దంతాలపల్లి, మార్చి24, ప్రభాతవార్త



ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను గ్రామా లల్లో అమలుచేస్తూ ఆదర్శగ్రామాలుగా తీర్చిదిద్దేబాధ్యత సర్పంచ్‌లదే అని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం ఉమ్మడి మండలం నర్సింహులపేట మండలకేంద్రంలో రైతువేదికలో జాతీయ గ్రామపంచాయతీ దీన్‌దయాల్ పంచాయతీసత్ పురస్కారంలో భాగంగా మండలస్థాయి అవార్డుల ప్రధానోత్సవంలో ప్రతిభ కనబర్చిన మండలంలోని కుమ్మరికుంట్ల సర్పంచ్ అల్లం కృష్ణ, కార్యదర్శి సుస్మితలతోపాటు 12గ్రామాల సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులను సన్మానించి ప్రశంసపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయలక్ష్మి, మండల పంచాయతీ అధికారి అక్తర్‌పాషా, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

## పాలకులు,అధికారులు కృషిచేయాలి

### - ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట, మార్చి 24, ప్రభాతవార్త



గ్రామాల అభివృద్ధికి పాలకులు,అధికారులు కృషిచేయాలని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని రైతువేధిక భవనంలో సతత్ వికాస్ పురష్కార్ ఉమ్మడి మండల స్థాయి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్వచ్ఛభారత్‌లో బాగంగా పల్లెలను పరిశుభ్రంగా ఉంచేందుకు శ్రమిస్తున్న 27గ్రామపంచాయతీల సర్పంచ్‌లకు పంచాయతీ కార్యదర్శులకు ప్రశంశా పత్రాలు అవార్డులను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....స్వచ్ఛభారతే ప్రభుత్వ లక్ష్యమని పల్లెలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,ఆరోగ్యవంతమైన సమాజంలో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒలు సత్యనారాయణరెడ్డి, విజయలక్ష్మి,జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపిపిలు బేకుల సుశీల యాదగిరిరెడ్డి,ఒలాద్రీ ఉమా మల్లారెడ్డి,వైస్ ఎంపిపి జాటోతు దేవేందర్,బిఆర్ఆర్ నర్సింహులపేట మండల అధ్యక్షులు మైదం దేవేందర్, లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## మండల సమాఖ్య సమ్మెకు సిద్ధం

తొర్రూరు రూరల్, మార్చి 24, ప్రభాతవార్త

గత అనేక సంవత్సరాల నుండి మండలసమాఖ్యలో మహిళా సంఘాలను అనేక రకాలుగా బలోపేతం చేస్తూ వారి ఆర్థికాభివృద్ధికి తొడ్పాటును అందిస్తున్న మదర్‌థెరిస్సా మండల సమాఖ్య సభ్యుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం డివిజన్‌కేంద్రంలోని మండలసమాఖ్య అధికారులకు వినతిపత్రం ఇచ్చి సమ్మెకు సిద్ధం కావాలని సమాఖ్య ఉపాధ్యక్షులు ఈదునూరి రవీందర్, ప్రధానకార్యదర్శి అనుమాండ్ల మంజులలు అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉమారాణి, సాయిలుమల్లు, వెంకటయ్య, పద్మావతి, రేణుక, మురళి, నెహ్రూ, మమత, శిరీష, రజిత, స్వప్న, కవిత, సుమలత పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలతో మోసపోయాం

తొర్రూరు రూరల్, మార్చి24, ప్రభాతవార్త



గత ఏడాది నవంబర్‌లో శ్రీకర్ కంపెనీకి చెందిన ఆడమగ మొక్కజొన్న విత్తనాలు కొను గోలు చేసి సుమారు 16ఏక రాలల్లో సాగుచేస్తే అధిక దిగుబడి రాక తెచ్చిన పెట్టుబడి వెళ్లక అప్పులపాలు అయ్యామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని జిల్లా వినియోగదారుల ఫోరం ఇంచార్జ్ వింజమూరి సుధాకర్‌కు నర్సింహులపేట మండలానికి చెందిన రైతులు చెన్నూరి నర్సింహారెడ్డి, భూక్య సంజీవ, లూనావత్ వెంకన్న, గండి శరత్, భూక్య సుక్య, భూక్య జాంప్లలు మోసగించిన కంపెనీ నుండి నష్టపరిహారాన్ని ఇప్పించాలని వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వింజమూరి సుధాకర్ మాట్లాడుతూ.. రైతులను మోసగించిన కంపెనీకి సంస్థద్వారా నోటీసులు పంపి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## పేస్కేల్ ఉద్యోగులుగా సెర్ప్

తొర్రూరు రూరల్, మార్చి 24, ప్రభాతవార్త



ఇటీవల రాష్ట్రప్రభుత్వం ఐకెపి కేంద్రాలలో విదులు నిర్వహిస్తున్న సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ జీవో 11ను విడుదల చేయడం పట్ల శుక్రవారం డివిజన్‌కేంద్రంలోని సెర్ప్ ఉద్యోగులు రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కలసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ఉద్యోగుల సంక్షేమసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అల్లి సుధాకర్, ఎపివో వరదయ్య, సీసీలు వెంకటయ్య, సాయమల్లు, పద్మావతి, ఉషారాణి, రేణుక, ఉమారాణి, బేతమల్ల సుధాకర్, సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు లలిత, అండమ్మ తదితరులు ఉన్నారు.

## రైతులకు సహాయం పట్ల హర్షం

తొర్రూరు రూరల్, మార్చి 24, ప్రభాతవార్త



ఇటీవల గాలివానకు పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు గత రెండురోజుల క్రితం పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మండల రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించారు. దానిలో భాగంగా శుక్రవారం మండలంలోని కర్కాల గ్రామంలో సిఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు చిత్రపటాలకు రైతులతో కలసి జిల్లా ప్రజాపరిషత్ బీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు షేక్ అంకూస్, సర్పంచ్ సెగ్యం సురేఖసురేందర్, ఉపసర్పంచ్ పసులాది వెంకన్న, రైతుబంధు సమితి అధ్యక్షుడు రామలింగారెడ్డి, నాయకులు రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు పెట్టడం సరికాదు

తొర్రూరు రూరల్, మార్చి 24, ప్రభాతవార్త



దేశంలో కాంగ్రెస్‌పార్టీ బలోపేతం అవుతున్న తరుణంలో అది చూసి ఓర్వలేక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాబోయే దేశ భావిప్రధాని రాహుల్‌గాంధీపై అక్రమ కేసులు పెట్టడం సరికాదని బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జాటోతు హమ్యనాయక్ అన్నారు. శుక్రవారం డివిజన్‌కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీ మాజీ ఏఐసిసి అధ్యక్షుడు రాహుల్‌గాంధీ దేశప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు గతంలో భారత్ జోడోయాత్ర చేపడితే అదిచూసి ఓర్వలేక బీజేపీ కక్ష్యసాదింపు చర్యలకు పాల్పడడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు జక్కుల రాంరెడ్డి, ఆయా మండలాల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, ముద్దసాని సురేష్, నాయకులు దుంపల శ్యాం, మేకల కుమార్,జాటోతు రవినాయక్, సీతారాం, బానోత్ శ్రీనివాస్, దీకొండ మధు, కృష్ణారెడ్డి, మహేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి,అశోక్‌రెడ్డి, ఉప్పలయ్య, అభిరామ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

### -ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బీజేపీ ప్రభుత్వం రాహుల్‌గాంధీపై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని కోరుతూ మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. అనంతరం కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చెవిటి సుధాకర్ మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గాంధీ కుటుంబానికి చెందిన, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన త్యాగశీలి సోనియాగాంధీ కుమారుడైన పార్లమెంట్ సభ్యుడు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్‌వరకు దేశప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసం పాతయాత్ర చేసిన గొప్ప వ్యక్తిపై అక్రమకేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, తాళ్లపల్లి బిక్షంగౌడ్, దీకొండ శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ భూసాని రాము, రాయపల్లి రాజు, రాజేష్, ప్రవీణ్, సతీష్, దేవేందర్, మురళి, గిరిబాబు, నితీష్, అనిల్, షరీఫ్, సలీం తదితరులు ఉన్నారు.

## నీటిని వృధా చేయరాదు

తొర్రూరు రూరల్, మార్చి24, ప్రభాతవార్త

ప్రజలు రోజువారిగా నీటిని వృధా చేయకుండా భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలువాలని కమ్యూనిటి డెవలప్‌మెంట్ ఎగ్జుక్యూటివ్ మేనేజర్ రమేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని హరిపిరాల గ్రామంలో ప్రపంచ జలదినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీటిని వృధాచేయడం వలన త్రాగునీటి ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని దీని వలన ప్రతి ఒక్కరు బాధ్యతగా నీటిని వృధాచేయకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాజు, పంచాయతీకార్యదర్శి దేవయ్య, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సుధాకరచారి, ఆర్ఎం శ్రీనివాస్, నాగరాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రం మార్కెట్ కమిటికి నూతన కార్యవర్గం

## చైర్మన్‌గా నీలం సుహాసిని-వైస్ చైర్మన్‌గా రాంపల్లి రవి

**కేసముద్రం, మార్చి 24, ప్రభాతవార్త**

కేసముద్రం వ్యవసాయమార్కెట్ నూతన కమిటి ఎన్నిక ఎట్టకేలకు పూర్తయింది. ఎఎంసి చైర్మన్, వైస్‌చైర్మన్, డైరెక్టర్ల నియామకాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్రభుత్వం వారి పేర్లను ప్రకటించింది. ఈమేరకు మార్కెటింగ్‌శాఖ శుక్రవారం సాయంత్రం నూతన కార్యవర్గ నియామకపు ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్‌గా విలేజి కేసముద్రంకు చెందిన ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిఆర్‌ఎస్ మండల నాయకుడు నీలం దుర్గేష్ సతీమణి నీలం సుహాసినిని నియమించారు. నూతన కమిటీలో వైస్ చైర్మన్‌గా రాంపల్లి రవి, డైరెక్టర్లుగా సంకు శ్రీనివాసరెడ్డి, హరీష్, కూన భధ్రాద్రి, పెద్దగోని నాగమణి, గంట్ల మహిపాల్‌రెడ్డి, ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎల్లబోయిన లింగమ్మ, ఎస్‌కె హబిబుద్దీన్, ఓం మురళి, అనుమాండ్ల వేణు గోపాల్‌రెడ్డిలు నియామకమయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా చైర్మన్‌గా నియామకమైన సుహాసిని మాట్లాడుతూ



నీలం సుహాసిని



రాంపల్లి రవి

రైతుల సమస్యలపై సమన్వయంతో పని చేస్తామని, మార్కెట్ అభివృద్ధికి పాటు పడతామని అన్నారు. రైతులకు ఎప్పటికుప్పుడు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు కృషి చేసామన్నారు. కాగా నూతన మార్కెట్ కమటి చైర్మన్‌గా సుహా సిని నియామకం పట్ల మండలం లోని వ్యాపార వేత్తలు,రైతులు అభినందనలు తెలిపారు.

## ప్రతిష్ట వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే



**గూడూరు, మార్చి 24, ప్రభాతవార్త**

మండలంలోని భూపతిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాన్ని సుభిక్షంగా ఉంచాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్‌పార్టీ జిల్లా, మండల నాయకులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏఐకేఎంఎస్ జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయండి

**నర్సంపేట, మార్చి 24, ప్రభాతవార్త**



ఈ నెల 26వ తేదీన జరుగు ఏఐకేఎంఎస్ జిల్లా రెండవ మహా సభలను జయప్రదన చేయండి అని జిల్లా నాయకులు జక్కుల తిరుపతి తెలిపారు. అఖిలభారత రైతు కూలీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా రెండో మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. శుక్రవారం నర్సంపేటలోని సంఘం కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో తిరుపతి మాట్లాడారు. ఈ మహాసభలకు సంఘం జిల్లా అధ్యక్షులు ఆబర్ల రాజన్న అధ్యక్షత వహిస్తారని ముఖ్య అతిథిగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి గౌని ఐలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిళి ప్రతాపరెడ్డి, నాయకులు గట్టి కృష్ణ, రాచర్ల బాలరాజులతో పాటు ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్‌లు పాల్గొంటారని అన్నారు. ఈ సమహాసభ పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో జరుగుతుందని దీనిని జయప్రదం చేయాలని రైతు కూలీలు కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో బొమ్మగాని మల్లన్న, గండు సారంగపాణి, వెంకన్న, రాజయ్య లతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ నాయకులు గోగుల

**నర్సంపేట, మార్చి 24, ప్రభాతవార్త**



నర్సంపేట మండలం గురిజాల గ్రామ బీజేపీ నాయకులు గజ్జి రాజు తమ్ముడు గజ్జి నరేష్-వైష్ణవి గార్ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను బహూకరించిన నర్సంపేట నియోజకవర్గ బీజేపీ నాయకులు డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గురిజాల గ్రామ బీజేపీ సీనియర్ నాయకులు కక్కర్ల రవి, మాటూరి అశోక్ చారి, వార్డు మెంబర్ ఆముదాల రమేష్, ఖానాపురం మండల బీజేపీ మాజీ అధ్యక్షులు రాధాకృష్ణ, ఖానాపురం బీజేపీ నాయకులు అశోక్ పాల్గొన్నారు.

## నెక్కొండ మండలానికి మూడు అవార్డులు

**నెక్కొండ, మార్చి 24, ప్రభాతవార్త**



జాతీయ పంచాయతీ అవార్డులు మండల స్థాయి అవార్డులకు నెక్కొండ మండలంలోని మూడు గ్రామాలు ఎంపిక అయినందున దీక్షకుంట్ల, అలకుంటా సురేందర్, వెంకటాపూర్ కుమార్, బొల్లికొండ బాణోతు శ్రీధర్, జాటోతు రమేషన, అధ్యక్షులు, మండల ఎంపిపి నెక్కొండచే మండల కార్యాలయం నందు సబంధిత సర్పంచ్‌లకు కార్యదర్శులకు అవార్డు ప్రధానం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ప్రవీణ్‌కుమార్, ఎంపీవో పర్వీన్ కౌర్, ఏపీవో జాకోబ్, సర్పంచ్‌లు, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే బాలల ఎదుగుదల

**నల్లబెల్లి, మార్చి 24, ప్రభాతవార్త**



నిత్యం పౌష్టికాహారం తీసుకుంటేనే బాలల ఎదుగుదల బాగుంటుందని ప్రభుత్వ సెకండరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.రామస్వామి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడా మిల్లెట్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఝాన్సీ, ప్రధానోపాధ్యాయుడు రామస్వామిలు పౌష్టికాహారం గురించి బాలింతలకు, తల్లులకు అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ నెల 20 నుండి వచ్చే నెల 3వ తేది వరకు కొనసాగుతుందని దీనిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించే కార్యక్రమం అనంతరం ప్రతిజ్ఞ చేయడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో యోగా శరీర వ్యాయామంతో పాటు వ్యాసరచన పోటీలు, కిషోర బాలికలకు బాలామృతం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, బాలలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన రేవూరి

**నల్లబెల్లి, మార్చి 24, ప్రభాతవార్త**



దుగ్గొండి మండలం మాజీ ఎంపిపి చుక్క అనిత రమేష్ తల్లి వీరగోని సమ్మక్క నల్లబెల్లి మండలంలోని ముచ్చింపుల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకుడు రేవూరి ప్రకాష్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట పార్టీ మండల అధ్యక్షుడు రేవూరి నర్సింహారెడ్డి, చుక్క రమేష్, మహబూబాబాద్ పార్టమెంట్ కో కన్వీనర్ జాటోతు సంతోష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నల్లబెల్లి సుదర్శన్ మండల ప్రధాన కార్యదర్శి వల్లె రమేష్, బొట్ల పవన్, యువమోర్చా జిల్లా కార్యదర్శి పెంచాల సతీష్, వేముల రాజు, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చెక్కు పంపిణి

**చెన్నారావుపేట, మార్చి 24, ప్రభాతవార్త**



మండలంలోని పలు గ్రామాల్లో బాదిత కుటుంబాలకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శుక్రవారం చెక్కులను పంపిణి చేశారు. మండలంలోని సూర్యపేట తండాకు చెందిన దారావత్ భద్రు, బోడ మాణిక్యతండాకు చెందిన బోడ శిరీషలు ఇటీవలే అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. ఈ మేరకు వారు ముఖ్యమంత్రి సహాయానిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఇందుకు గాను ఒక్కో కుటుంబానికి రూపాయలు 2 లక్షల చొప్పున ముఖ్యమంత్రి సహాయానిధి మంజూరి అయింది. అట్టి చెక్కులను ఎమ్మెల్యే వారికి అందించారు. ఇందుకు బాదిత కుటుంబాలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు దారావత్ కిషణ్‌నాయక్, బోడ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయుడికి పరామర్శ

**గూడూరు, మార్చి 24, ప్రభాతవార్త**

కొద్ది రోజులుగా అనారోగ్యంతో భాధ పడుతున్న గూడూరుకు చెందిన విశ్రాంత ప్రభుత్వ ఉపాధ్యాయుడు కాల్సాని వెంకటేశ్వర్లును బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం వేరువేరుగా పరామర్శించారు. స్థానికంగా మహబూబాబాద్ రోడ్డులోని తన నివాసగృహంలోనే చికిత్స పొందుతున్న వెంకటేశ్వర్లును జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం గురువారం కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. మండలపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటకృష్ణారెడ్డి, సురేందర్‌ల ఆధ్వర్యంలో కూడా పలువురు నాయకులు వెంకటేశ్వర్లును పరామర్శించారు. వీరి వెంట మండల కోఆప్షన్ సభ్యుడు రహీం, సంపత్‌రావు, కటార్‌సింగ్ ఉన్నారు.

## ఆధార్‌లో మార్పులకు అవకాశం

**గూడూరు, మార్చి 24, ప్రభాతవార్త**

ఆధార్‌కార్డు దారులు తమ కార్డులో ఏవైనా మార్పులు చేర్పులు చేయించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు తహసిల్దార్ అశోక్‌కుమార్ తెలిపారు. ఆధార్ గుర్తింపు విశయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గత పది సంవత్సరాలుగా తమ కార్డుల నందు ఎటువంటి మార్పులు చేసుకోని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని పేరు, చిరునామాల మార్పు కొరకు సంబంధిత ధృవపత్రాలతో ఆధార్‌కేంద్రాలకు వెళ్లాలని కోరారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను ఆయా కేంద్రాలలో పూర్తి చేయడం జరిగిందన్నారు. ఆధార్ కార్డు 2016 సంవత్సరానికి ముందు తీసుకొని ఉంటే పేరు, చిరునామాల అప్‌డేట్ చేస్తారని, మొబైల్, బయోమెట్రిక్, పుట్టినతేది అప్‌డేటేషన్ కొరకు సంబంధిత ధృవపత్రాలతో ఆధార్ కేంద్రాలలో సంప్రదించాలని తహసిల్దార్ కోరారు. ఈ ప్రక్రియకు ప్రభుత్వం నిర్ణయించిన చార్జీలు వర్తిస్తాయని, ప్రజలు గమనించి సహకరించాలని ఆయన కోరారు. ఆధార్ కేంద్రాల్లో ఈ మార్గదర్శకాలు పాటిస్తూ ఆధార్ కార్డుల అప్‌డేటేషన్ సకాలంలో పూర్తి చేయాలని తహసిల్దార్ ఆదేశించారు.

## మృతుడి కుటంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**కేసముద్రం, మార్చి 24, ప్రభాతవార్త**

మండలంలోని అర్పన్‌పల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన గుండెబోయిన ఓంకార్ కుటుంబ సభ్యులను మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి రూ.5వేల నగదుతో పాటు కి వ్వంట బియ్యాన్ని సాయంగా అందజేసారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, సత యనారాయణరావు, సర్పంచ్ స్వరూపసోమన్న, కమటం శ్రీను, దుర్గేష్, వీరు, జానీ, రాజు, సూరయ్య, బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును విజయవంతం చేయాలి

**నల్లబెల్లి, మార్చి 24, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగ పర్చుకొని విజయవంతం చేయాలని రంగాపూర్ సర్పంచ్ చీకటి ప్రకాష్ పేర్కొన్నారు. మండలంలోని రంగాపూర్ గ్రామంలో శుక్రవారం కంటివెలుగు శిబిరం సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన వయసు వారందరు ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందులో వైద్యులు నవీన్, సూపర్‌వైజర్ కిషన్, ఎంపిటిసి పాలెపు రవీందర్‌రావు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి



## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు. శుక్రవారం క్షయ(టీబీ) వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ క్షయవ్యాధి అనేది ప్రాణాంతకమైన వ్యాధి కాదని, నివారణతో వ్యాధిని అదుపుచేయవచ్చని, నిర్మూలన దిశగా వైద్యసేవలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 578మంది టీబీ వ్యాధిగ్రస్తులు ఉన్నారని వారికి వైద్య చికిత్సలు జరుగుతున్నాయని, ప్రతినెల చికిత్సకాలం మొత్తం రూ.500 పోషణ భత్యం అందచేయడం జరుగుతుందన్నారు. దీనివల్ల టీబీ వ్యాధిగ్రస్తులు చికిత్సకాలంలో మంచి పోషకాహారం తీసుకొవడం కొరకు ఈ పోషణ భత్యం ఉపయోగపడుతుందని తెలిపారు. టీబీ నిర్ధారణ పరీక్షలను ప్రభుత్వ ఆస్పత్రులలో ఉచితంగా నిర్వహిస్తారని, జిల్లాను టీబీ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దుటకు అందరూ కలిసి పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో ర్యాలీలు నిర్వహించి న్యూట్రీషన్ కిట్లు అందచేశారు. ఈసందర్భంగా టీబీ వ్యాధి నివారణ చర్యలపై జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య వారిచే ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ ఎ.మహేందర్, డాక్టర్ భాస్కర్, టీబీ ప్రోగ్రాం నియంత్రణ అధికారి డాక్టర్ అశోక్‌కుమార్, డాక్టర్ సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగం ఆర్థికాభివృద్ధి ప్రభుత్వం కృషి

### బిజెపి,కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలి

### రాష్ట్ర పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

### నందనం ఎఫ్‌ఎస్‌సిఎస్ 'మార్ట్' ప్రారంభం

**ఐనవోలు,మార్చి24,ప్రభాతవార్త**

రైతాంగం ఆర్థికాభివృద్ధికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయితీరాజ్‌శాఖ,గ్రామీణ అభివృద్ధి,నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో నందనం రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఎఫ్‌ఎస్‌సిఎస్ మార్ట్(సూపర్ మార్కెట్) ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరై ప్రారంభించారు. ముందుగా వేయి మెట్రిక్ టన్నుల గోదాంను ప్రారంభించారు. అనంతరం డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వడగళ్ల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారంగా ఒక ఎకరానికి రూ.10వేలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని నిర్ణయిస్తే బండి సంజయ్,రేవంత్‌రెడ్డిలు పిచ్చి కుక్కలవలె రూ.40,20వేల ఇవ్వాలని మాట్లాడం విడ్డూరమని మండిపడ్డారు.బిజెపి,కాంగ్రెస్ పరిపాలించే రాష్ట్రాల్లో హెక్టారుకు రూ.5వేలు ఇస్తుంటే దేశంలోనే ఎక్కడలేని విధంగా తెలంగాణలో ఎకరానికి నష్టపరిహారం రూ.10వేలు ఇస్తున్న మహానుభావుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు.బిజెపి,కాంగ్రెస్ పార్టీలు పరిపాలించే రాష్ట్రాల్లో నష్టపరిహారం పెంచుకోకుండా తెలంగాణలో మాత్రం రూ.40,20వేలు ఇవ్వాలంటున్న బుద్ధి లేని వల్లకు తగిన బుద్ధి చెప్పాలన్నారు.టిఎస్‌పిఎస్‌లో జరిగిన పేపర్ లీకేజీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.పేపర్ లీకేజీ విషయంలో సీఎం కేసీఆర్,కేటీఆర్ పాత్ర ఉందని బండి సంజయ్,రేవంత్‌రెడ్డిలు ఆరోపణలు చేయడం సరికాదని మీ వద్ద ఆధారాలు ఉంటే చూపించాలని నోటిసులు ఇస్తే సమాధానం లేని వారు తప్పుడు మాటలు మాట్లాడారన్నారు.ఆధారాలు లేకుండా మాట్లాడిన రాహుల్‌గాంధీ జైలుకి వెళ్లిన మాదిరిగాపేపర్ లీకేజీ విషయంలో కేటీఆర్‌పై సాక్ష్యాలు చూపించపోతే బండి సంజయ్,రేవంత్‌రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. 40 ఏళ్ల రాజకీయంలో ఇద్దరు సీఎంలు ఎన్‌టిఆర్,కేసీఆర్‌లు మాత్రమే రైతులు,ప్రజల సంక్షేమం కోసం పాటుపడ్డారని కొనియాడారు.

### తలకు మాసినోళ్ల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు...


### ఎమ్మెల్యే అరూరి రమేష్

ఇప్పుడిప్పుడే రైతాంగం గాడిలో పడుతున్న సమయంలో కత్తి... నెత్తి వానిది కాదు కొంతమంది రాజకీయ నాయకులు మాయ మాటలతో ఆగం చేయడానికి వస్తున్నారని, తలకు మాసినోళ్ల మాటలు నమ్మి మోసపోకుండా రైతులు ఎవరి పని వారు చేసుకుంటూ వెళ్లాలని ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు.

### సహకార సంఘాల బలోపేతమే లక్ష్యం...టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు

సహకార సంఘాల బలోపేతమే లక్ష్యంగా పని చేస్తున్నామని రాష్ట్ర కో ఆపరేటివ్ బ్యాంకు చైర మ్రన్ కుండూరి రవీందర్‌రావు అన్నారు.

ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా డిసిసిబి చైర్మన్ నాగ భూషణం,జిల్లా రైబస కో-ఆర్డినేటర్ ఎలితాయాదవ్, డిసిసిబి వైస్ చైర్మన్ కుందురు వెంకటేశ్వర్‌రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, ఎంపీపీ మార్నేని మధుమతి, సర్పంచ్ జన్ను కుమారస్వామి, ఎంపీటీసీ కొత్తూరి కల్పన, మండల రైబస కో ఆర్డినేటర్ మజ్జిగ జైపాల్, నందనం సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్‌రావు, డిఆర్‌డిఏ పిడి శ్రీనివాస్‌కుమార్, ఎంపిడివో వెంకటరమణ, తహాశీల్దార్ రాజేష్,ఎంపీవో రఘుపతిరెడ్డి, ఏపిఎం రాజ్‌కుమార్, ఎఫ్‌ఎస్‌సిఎస్ సెక్రటరీ కోతి సంపత్, పాలకవర్గ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# క్షయ వ్యాది నియంత్రణకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:**

క్షయ వ్యాధి నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రపంచ క్షయ దినోత్సవ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ సిక్తాపట్నాయక్ టీబీ వ్యాదిని సంక్రమింపజేసే బ్యాక్టీరియాను కనిపెట్టిన ప్రొఫెసర్ కాక్స్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం మాట్లాడుతూ తాను హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలపై సమీక్షా నిర్వహించినప్పుడు జిల్లాలో క్షయ నియంత్రణ కార్యక్రమం ప్రభుత్వము నిర్ధేశించిన లక్ష్యాలను అందుకొని జిల్లాను ఒక ఉన్నతమైన స్థానంలో ఉండడం గమనించానని గత సంవత్సరంలో టీబీ నోటిఫికేషన్‌లలో 73 శాతం నిశ్చయి పోశనా యోజన కార్యక్రమంలో జిల్లా 89 అచీవ్మెంట్ కావడం ఒక మంచి గుర్తుకు సంకేతం అని అదేవిధంగా 2023వ సంవత్సరంలో ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను సాధించి క్షయ వ్యాధి నివారణలో అందరు భాగస్వాములను చేయడంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు.




# క్షయవ్యాది నిర్మూలనకు కృషిచేయాలి




**మహబూబాబాద్, మార్చి24, ప్రభాతవార్త**

క్షయవ్యాది నిర్మూలనకు సంయుక్తంగా పోరాడితేనే వ్యాదిని సమూలంగా అరికట్టవచ్చని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. ప్రపంచ క్షయవ్యాది నిర్మూలన దినోత్సవంలో భాగంగా శుక్రవారం ఐడిఓసి సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్షయవ్యాది నిర్మూలనకు వైద్యశాఖ కృషి ఒక్కటే సరిపోదని స్వచ్ఛందసంస్థలు, ప్రజలు సంయుక్తంగా పోరాడినప్పుడే క్షయవ్యాది రహిత గ్రామాలుగా చూడగలుగుతామన్నారు. శాంపిల్స్ సేకరణ లక్ష్యం కాదని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేదిశగా సేకరణ పెట్టుకోవాలని అప్పుడే క్షయవ్యాది నిర్మూలన సాద్యమవుతుందన్నారు. జిల్లాలోని ప్రతి మండల ప్రాథమిక వైద్యఆరోగ్యకేంద్రంలో క్షయవ్యాది పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రజలు కూడా మోహమాట పడకుండా, రోగాన్ని దాచుకోకుండా రెండువారాల పాటు తడి,పొడి దగ్గు వచ్చినట్లైతే వైద్యులకు తెలుపాలన్నారు. జిల్లావైద్యాధికారి హరీష్‌రాజ్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్నిమండలాల్లో క్షయవ్యాది పరీక్షలకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. డాక్టర్లు, స్వచ్ఛందసంస్థలు, ప్రజలు సంయుక్తంగా క్షయవ్యాది నిర్మూలనకు కృషిచేస్తామన్నారు. అనంతరం సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త శ్రీనివాస్, ప్రభుత్వఆసుపత్రి పర్యవేక్షకులు వెంకట్రాములు, క్షయవ్యాది నిర్మూలన కోఆర్డినేటర్ మురళీధర్, డాక్టర్ సుదీర్‌రెడ్డి, ఉపవైద్యాధికారులు అంబరీష, రెడ్‌క్రాస్ సొసైటి ప్రతినిధులు వెంకటవరప్రసాద్, ఫిజిషియన్ రూప్‌లాల్, వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పూర్తయిన పట్టాలు పంపిణీ చేస్తాం

### జిల్లా కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, మార్చి24, ప్రభాతవార్త**

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం జీవో 58,59కింద పూర్తైన పట్టాలను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. శుక్రవారం హైద్రాబాద్ నుండి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతికుమారి ఉన్నతాధికారులతో కలసి జిల్లా కలెక్టర్‌లతో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 58,59 ప్రభుత్వ నిబందనల కింద పట్టాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే పొడుహక్కు పత్రాల పరిశీలన వేగవంతంగా పూర్తిఅవుతుందన్నారు. కంటివెలుగు విజయవంతంగా కొనసాగుతుందని, ఇంటర్ పరీక్షలు సజావుగా జరుగుతున్నాయన్నారు. వైకుంఠదామాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ వీడియె కాన్ఫరెన్స్‌లో జిల్లా అటవీశాఖ అధికారి రవికిరణ్, అదనపు కలెక్టర్‌లు అభిలాష అభినవ్, డేవిడ్, ఆర్డివోలు కొమురయ్య, రమేష్, డిఆర్‌డివో సన్యాసయ్య, వైద్యాధికారి హరీష్‌రాజ్,విద్యాధికారి రామారావు,పంచాయతీఅధికారి ధన్‌సింగ్ పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీలకు ఆవార్డుల ప్రధానం

**భీమదేవరపల్లి ప్రబాతవార్త మార్చి 24:**

మండల కేంద్రంలోని ముల్కనూర్ గ్రామానికి ఐదు ఉత్తమ జాతీయ గ్రామ పంచాయితీల ఆవార్డుల ప్రధానం శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడివో ఎల్.భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి జక్కుల రజిత రమేశ్ జడ్పిటిసి వంగ రవిలు ముఖ్య అతిదిగా పాల్గొని బహుమతులు ప్రదానం చేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ 9థీమ్‌లల్లో అత్యదికంగా ముల్కనూర్ గ్రామానికి ఐదు అంశాలతో ప్రదమ స్థానం పొంది ఐదు ఉత్తమ ఆవార్డులను పొందడం గమనార్హం అని అన్నారు. మిగతా గ్రామ పంచాయితీలకు ద్వితీయ తృతీయ ఉత్తమ ఆవార్డులు పొందడం జరిగిందని ఈ ఆవార్డులు రావడానికి కృషిచేసిన ప్రజాప్రతి నిధులకు ప్రభుత్వ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపివో నాగరాజు, జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు మండల సురేంధర్, మండల గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, వివిద గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.